

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2496.5** కి.మీ.

నేడు ఉండవల్లిలోని చంద్రబాబుగారి నివాసం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం

**Voice of the leader**

తిరుమలలో పులులుంటే భక్తులకు కర్రలు ఇస్తామని అధికారులు చెప్పడం బాధాకరం. ఇంటికో కర్ర మాదిరి మళ్లీ పాత రోజులను తలపిస్తున్నారు. భక్తులు శ్రీవారిని చూడడానికి కాదు.. పులులను చంపడానికి వెళ్తున్నట్లుంది. కర్ర ఉంటే పులి పారిపోతుందా? నాలుగున్నర సంవత్సరాలుగా చీకటి పాలన కొనసాగుతోంది. ఇంటికో కర్ర పెట్టుకుని వైసీపీ దొంగలను తరమేయాలి. దోచుకోవడం పాలన కాదు.. సేవ చేయడం పరిపాలన అని జగన్ తెలుసుకోవాలి.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## నాలుగేళ్లుగా రాష్ట్రంలో
# చీకటి పాలన



- జగన్ ఒక క్యాన్సర్ గడ్డ.. త్వరగా వదిలించుకోవాలి
- ప్రజలను పేదలను చేసి.. కథలు చెబుతున్న ధనిక ముఖ్యమంత్రి
- కాపులకు న్యాయం చేసింది టీడీపీనే
- పచ్చటి కోనసీమలో వైసీపీ రాజకీయ చిచ్చు
- చిరుతలను కాదు.. ఇంటికొక కర్ర పెట్టుకుని వైసీపీ వాళ్లను తరమాలి
- అమలాపురం సభలో చంద్రబాబు

4




# విజన్ - 2047తో అమలాపురానికి కూడా ప్రయోజనం

- పేదవాడి ముప్పూట్ల తిండి కోసం ఆలోచించటమే నిజమైన మానవతావాదం
- నేటి తరుణంలో స్పష్టత ఉన్న నాయకత్వం చాలా అవసరం
- ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల బీమాతో మంచి వైద్యం
- ప్రత్యర్థుల్ని అణచివేయాలని ఎప్పుడూ అనుకోలేదు: చంద్రబాబు

2

# నియంత, పెత్తందారుపై పోరాడుతున్నా: లోకేష్

**నిరాధార ఆరోపణలు చేస్తాం.. బురద జల్లుతాం కడుక్కోండి అంటే వదిలేయాలా?**

**పాదయాత్రకు ముందున్న లోకేష్ వేరు... ఇప్పుడున్న లోకేష్ వేరు ● నాపై, నా కుటుంబంపై విషప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టను**

మంగళగిరి: ఒక నియంత, పెత్తందారుపై నేను పోరాడుతున్నాను. వైసీపీ గోబెల్స్‌పై పోరాడుతున్నాను. అడుగడుగునా నాపై నిరాధార ఆరోపణలు చేయడం.. నిరూపించమంటే తోక ముడవడం వైసీపీవారికి బాగా అలవాటైంది. అందుకే న్యాయంకోసం న్యాయస్థానాల్ని ఆశ్రయించాను. జగన్ లాగా అవినీతికి పాల్పడి శిక్షలనుంచి తప్పించుకోవడానికి నేను కోర్టులకు వెళ్లడం లేదని టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు.

తనపై నిరాధార ఆరోపణలు చేసిన వారిపై వేసిన కేసుల్లో భాగంగా శుక్రవారం మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇచ్చిన అనంతరం, లోకేశ్ విలేకరులతో మాట్లాడుతూ నేను విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్, వీసీ ఉంటే చాలు.. కానీ జగన్ విదేశాలకు వెళ్లాలంటే సీబీఐ, ఈడీ, ఐటీ విభాగాలతోపాటు, కోర్టుల అనుమతి కావాలన్నారు. జగన్ అవినీతిని, క్విడ్ ప్రోకో పద్ధతిలో చేసిన

- మిగతా 6లో..



**లోపలి పేజీల్లో..**

టీడీపీ హయాంలోనే మహిళలకు మకుటం: చంద్రబాబు 5

పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి: అచ్చెన్నాయుడు 3

చంద్రుడి ఫొటోలు తీసిన ల్యాండర్ 3

జగన్ కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఇసుక దోపిడీ: ధూళిపాళ్ల నరేంద్ర 7

గంజాయి ప్రదేశ్‌గా రాష్ట్రం.. నేరాలన్నీ ఆ మత్తులోనే పట్టించుకోని ముఖ్యమంత్రి: సయ్యద్ రఫి 8

## దేశంలో పేదరికం
# ఏమాత్రం తగ్గింది?

- 2015-21 కాలంలో 13.50 కోట్ల మేరకు తగ్గిన పేదల సంఖ్య
- ఆ మేరకు పెరిగిన మధ్య తరగతి ప్రజలు?
- దేశ జనాభాలో 25 శాతం నుండి 15 శాతానికి తగ్గిన పేదరికం

7



# విజన్ - 2047తో అమలాపురానికి కూడా ప్రయోజనం

- పేదవాడి ముప్పూట్ల తిండి కోసం ఆలోచించటమే నిజమైన మానవతావాదం
- నేటి తరుణంలో స్పష్టత ఉన్న నాయకత్వం చాలా అవసరం
- ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల బీమాతో మంచి వైద్యం
- ప్రత్యర్థుల్ని అణిచివేయాలని ఎప్పుడూ అనుకోలేదు: చంద్రబాబు

ఈ నెల 15న తాము విడుదల చేసిన విజన్ - 2047 వ్యూహాలతో అమలాపురం వంటి ప్రాంతానికి కూడా ప్రయోజనం చేకూరుతుందని, నేటి కీలక తరుణంలో స్పష్టమైన ఆలోచనలు కలిగిన నాయకత్వం చాలా అవసరమని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించా రు. శుక్రవారం నాడు 'అమలాపురం ప్రగతి కోసం ప్రజా వేదిక' సదస్సులో మాట్లాడుతూ పలు కీలక విషయాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



అమలాపురంలో లోక్‌సభ మాజీ స్పీకర్, జీఎంసీ బాలయోగి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు















## విజన్ 2047

విజన్ - 2047 విధానపత్రంలో ప్రతిపాదించిన 5 వ్యూహాలను అమలు చేస్తే దేశంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుందని చంద్ర బాబు వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ హైబ్రిడ్ మోడల్ ద్వారా అమలాపురానికి అవసరమైన విద్యుత్‌ను స్థానికంగానే తయారు చేసుకొని అన్ని అవసరాలు తీర్చు కోవటమేకాక సరఫరాలో నష్టాలను కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం చేస్తే కొరత ఉండదని..ఆదిశలోనే పోలవరం ద్వారా నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు అన్నారు. డీప్ డైవ్ విధానం ద్వారా సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించుకుని యువత ఉత్పాదక సామర్థ్యాన్ని బాగా పెంచుకోవచ్చని.. సరైన మానవ వనరుల వినియోగం ద్వారా వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి వంద దేశాలకు నాయకత్వం వహించే శక్తి మనకొస్తుందని ఆయన వివరించారు. రానున్న కాలంలో గ్రామస్థాయిలో కూడా వర్క్ ఫ్రం హోమ్ ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటూ ప్రతి ఒక్కరు గ్లోబల్ లీడర్‌గా మారాలన్నదే నా ఆలోచన అని చంద్రబాబు తెలిపారు.

పీ 4 మోడల్ ద్వారా..త్వరిత,మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా మనకున్న వనరులన్నీ ఉపయోగించుకుని కుటుంబ స్థాయిలో వ్యక్తుల సాధికారతను పెంచి పేదలను కూడా ధనికులను చేయవచ్చని ఆయన అన్నారు. 2014 నుంచి వరుసగా టీడీపీ ప్రభుత్వం ఏర్పడివుంటే 2029 నాటికి నవ్యాంధ్ర దేశంలోనే నెంబర్ వన్ అయ్యేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరగడంతో హైదరాబాద్ వద్ద కోకాపేటలో ఇప్పుడు ఎకరం వంద కోట్ల రూపాయలు పలికిందని.. కియా పరిశ్రమ రావడంతో అనంతపురం జిల్లాలో ఎకరం విలువ వేల నుండి లక్షలకు చేరిందని అన్నారు.

కుల, మత, ప్రాంతీయ, బంధుత్వాలకు అతీతంగా ప్రజలు, మేధావులు విచక్షణతో ఆలోచించి రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై స్పందించాలంటూ చంద్రబాబు సదస్సులో పాల్గొన్నవారి ప్రశ్నలకు జవాబులిచ్చారు:

**ప్రశ్న 1 :** మీరు, వాజ్ పేయి గారు చేసిన సమష్టికృషితో జాతీయ రహదారులు ఏర్పడ్డాయి. దీంతో అమలాపురానికి కూడా ప్రయోజనం జరిగింది. మీరిచ్చిన మెడికల్ కాలేజీతో వైద్యుల సంఖ్య పెరిగింది. చాలామంది పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రజల కోసం ఏం చేయాలనుకుంటున్నారు? (డాక్టర్ ప్రభాకర్)

**సమాధానం:** ప్రయాణ,రవాణా సౌకర్యాలు ఎంతబాగుంటే ప్రజలు అంత ప్రయోజనం పొందుతారు. కోనసీమ ప్రాంతంలోని నీటి వనరులను సరిగా వాడుకుంటే మంచి అభివృద్ధి జరుగుతుంది. మనం చేసిన పనిని తర్వాత వచ్చే ప్రభుత్వాలు కొనసాగించాలి. కానీ.. దురదృష్టంకొద్దీ నేడు మన రాష్ట్రంలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. మూడు పూటల తిండి దొరకని పేదవాడి గురించి ఆలోచించటమే నిజమైన మానవత్వం. ప్రతి ఒక్కరు ఒక్కో పేద కుటుంబాన్ని బాగుచేయలేరా? మనం ఇప్పుడు కీలక సమయంలో ఉన్నాము. సరైన స్పష్టత ఉన్న నాయకత్వం ఇప్పుడు చాలా అవసరం.

**ప్రశ్న 2:** సగటు గ్రామీణ పేదలకు సరైన ఆరోగ్య సేవలు లభించటంలేదు. నాణ్యమైన వైద్య విద్య కూడా దొరకటంలేదు. ఈ విషయంపై మీరు ఏం చేస్తారు? (డాక్టర్ విష్ణుమూర్తి)

**సమాధానం:** ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పించి, నచ్చిన వైద్యుడి వద్ద వైద్య సేవలు పొందే అవకాశం కల్పిస్తే బాగుంటుందేమో. ప్రతి కుటుంబానికి రూ. లక్ష వరకు ఆరోగ్య బీమా కల్పించి, మంచి వైద్యం అందించేలా చేయాలి. మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన విద్యల గురించి మీరు చెప్పినవాటిపై ఆలోచిస్తాను. ఈ సమస్యల పరిష్కారానికి మీరు కూడా మార్గాలు ఆలోచించాలి.

**ప్రశ్న 3:** యువత ఆత్మహత్యలు బాగా పెరిగాయి. వాటిని ఎలా నిరోధించాలి? (డాక్టర్ ధన్వంతరి నాయుడు)

**సమాధానం:** ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి కనీస పరిజ్ఞానం, ప్రమాణాలు ఉండాలి. యువతలో ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు ఎందుకు వస్తున్నాయి? యువత, చిన్న పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్లకు బానిస అవుతున్నారు. మానసిక వికాసంపై వారికి అవగాహన పెంచాలి.మానసిక సమస్యలు ఉన్న వ్యక్తితో అందరూబాధపడతారు. ఈముఖ్యమంత్రి ఆలోచనలు ఏమిటో, ఎందుకు చేస్తున్నాడో తెలియటంలేదు. 60 ఏళ్ల నుంచి ప్రజలకు సేవచేస్తున్న మార్గదర్శిని మూసేయాలనుకుంటున్నాడు.

**ప్రశ్న 4:** ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు మీరు చేసిన కృషి ఆదర్శనీయం. 1996 నుంచి అదే ఉత్సాహంతో పనిచేస్తున్నారు. మీ ఆలోచనలు అమలు చేయాల్సిన అధికారులు, సిబ్బంది పనితీరును నిశితంగా పరిశీలించాలి. (మహమ్మద్ అదం)

**సమాధానం:** నేను అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేశాయి. ప్రత్యర్థులను అణచివేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. అదే పోలీసులు ఇప్పుడు పైవాళ్లు ఏంచెబితే అది చేస్తున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా పర్యటనలో నేను ఒకమంత్రి అవినీతిని ప్రశ్నిస్తే నాపై రాళ్ల దాడి జరుగుతుంటే పోలీసులు చూస్తూ నిలబడ్డారు. పైగా నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. తప్పును తప్పని చెప్పకపోతే రేపు మీకు అన్యాయం జరిగినప్పుడు ఎవరూ రారు. ఇసుక దోపిడీ విచ్చలవిడిగా జరుగుతోంది. మేధావి మౌనం సమాజానికి అత్యంత ప్రమాదకరమనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదు.

**ప్రశ్న 5:** ముప్పై ఏళ్లుగా ఆక్వా సాగులో ఉన్నాను. ఈ నాలుగేళ్లలో ఎప్పుడూ పడని ఇబ్బంది పడుతున్నాం. మీరు రెండు రూపాయలకు యూనిట్ విద్యుత్ ఇచ్చినప్పుడే బాగుంది. ఇప్పుడు రూపాయిన్నరకే ఇస్తున్నా మిగతా ధరలు భారీగా పెరగడంతో ఉపయోగం ఉండటంలేదు. (వర్మ)

**సమాధానం:** రాయలసీమలో హార్టీ కల్చర్, కోనసీమలో ఆక్వా రంగం, ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలనుకున్నాను. దానికి తగినట్లే ప్రణాళికబద్ధంగా పని చేశాను. ఐదేళ్లలో ఆక్వా రంగంలో 30 శాతం వృద్ధి రేటు వచ్చింది. చిన్న రైతు, పెద్ద రైతు అని చూడకుండా ఆక్వారంగాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి చేశాను. ఆక్వా రైతుల్ని ఖచ్చితంగా ఆదుకుంటా.

చైతన్యరథం

# చంద్రుడి ఫొటోలు తీసిన ల్యాండర్

## స్పష్టంగా కనిపిస్తున్న జాబిల్లి ఉపరితలంపైన బిలాలు

బెంగళూరు: జాబిల్లి పై పరిశోధనల కోసం రోదసీలోకి దూసుకెళ్లిన భారత వ్యోమనౌక చంద్రయాన్-3 లక్ష్యం దిశగా విజయవంతంగా పయనిస్తోంది. చంద్రుడి కక్ష్యలో సొంతంగా పరిభ్రమిస్తున్న ల్యాండర్ విక్రమ్ .. జాబిల్లి ఉపరితలం ఫొటోలను తన కెమెరాలో బంధించింది. ఈ ఫొటోలను ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా షేర్ చేసింది. చంద్రయాన్-3 వ్యోమనౌకలో ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ విక్రమ్ గురువారం విడిపోయిన తర్వాత కొద్దిసేపటికే ఈ ఫొటోలను తీసినట్లు ఇస్రో వెల్లడించింది. ఇందులో జాబిల్లి ఉపరితలంపై బిలాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ బిలాల పేర్లను కూడా ఇస్రో వెల్లడించింది. ఫ్యాబ్రీ, గియార్డనో బ్రునో, హర్కేబి జే తదితర వాటి ఫొటోలను ల్యాండర్ తీసింది. ఇందులో గియార్డనో బ్రునో జాబిల్లిపై ఇటీవలే గుర్తించిన అతిపెద్ద బిలాల్లో ఒకటి. ఇక హర్కేబి జే బిలం వ్యాసం దాదాపు 48 కి.మీలు ఉన్నట్లు తెలుస్తోంది.




### మరింత చేరువైన ల్యాండర్...

చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లికి మరింత చేరువైంది. శుక్రవారం సాయంత్రం చేపట్టిన డీబూస్టింగ్ (వేగాన్ని తగ్గించే) ప్రక్రియ విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వెల్లడించింది. ల్యాండర్ (విక్రమ్), రోవర్ (ప్రజ్ఞాన్)తో కూడిన ల్యాండర్ మాడ్యూల్‌లో అంతా సజావుగానే ఉందని తెలిపింది. తాజా విన్యాసంతో ల్యాండర్ మాడ్యూల్ తన కక్ష్యను మరింత తగ్గించుకుంది. రెండో గీ బూస్టింగ్ ప్రక్రియ ఈ నెల 20వ తేదీ తెల్లవారుజామున 2 గంటలకు చేపట్టనున్నట్లు తెలిపింది. రెండో విన్యాసం తర్వాత ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి ఉపరితలానికి మరింత చేరువ కానుంది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 28న సాయంత్రం దక్షిణ ధ్రువంపై ల్యాండర్ కాలుమోపనుంది.

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### ఎవరు పెత్తందారు?

*(చంద్రబాబు, రామోజీరావు పెత్తందార్లు - సాక్షి అబద్ధపు రాతలు)*

- అన్న క్యాంటీన్లు రద్దు చేసిన
జగన్ రెడ్డి పెత్తందారు కాదా?
- అన్న క్యాంటీన్లు పెట్టి
పేదల ఆకలి తీర్చిన చంద్రన్న పేదల పెన్నిధి
- పండుగ కానులు, పెళ్లి కానుకలు, నిరుద్యోగ భృతి లాంటి
నూట ఇరవై టీడీపీ సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డే పెత్తందారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు
అక్షరాల లక్షా ఇరవై వేల కోట్లు దారి మళ్లించిన జగన్ రెడ్డే పెత్తందారు
- ఇరువై వేల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని
బలవంతంగా స్వాధీనం చేసుకొన్న జగన్ రెడ్డే పెత్తందారు
- వాహన మిత్ర పేరుతో డ్రైవర్ కు పదివేలు ఇచ్చి
డీజిల్ రేట్లు పెంచి... పోలీసు జరిమానాలు...
మద్యం రేట్లు పెంచి లక్ష దోపిడీ చేయడం పెత్తందారీతనం
మూడు లక్షలు సబ్సిడీతో డ్రైవర్ కు ఇన్నోవా కారు ఇచ్చి
డ్రైవర్ ను ఓనర్ చేసిన చంద్రన్న పేదల పెన్నిధి
- 2004లో కేవలం రెండు కోట్ల ఆస్తి ఉన్న జగన్ రెడ్డి
పెద్దెనిమిదేళ్లలోనే రెండు లక్షల కోట్లు దోపిడీ చేయడమే పెత్తందారితనం
- చిన్నాన్నను చంపి పిన్నమ్మ తాళి తెంచిన నవహంతకుల్ని రక్షిస్తూ
చిన్నాన్న బిడ్డ డాక్టర్ సునీతకు హత్యానేరం అంటగడుతున్న జగన్ రెడ్డే పెత్తందారు
- తన దుష్ట లక్షణాల్ని ఎదుటివారికి అంటగట్టి
చెప్పిన అబద్దమే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం



## పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు అచ్చెన్నాయుడు లేఖ**

అమరావతి: రాష్ట్రంలోని పలు పంచాయతీల్లో శనివారం జరగనున్న ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. ఆ మేరకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. సీసీ టీవీ కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటుచేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నా రు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కార్యక్రమం మొత్తం బలవంతపు ఏకగ్రీవాలు,అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా అధికారులు తప్పుకుని తిరగడం, తదితర లోపాలతో నడి చిందని విమర్శించారు. గ్రామ వాలంటీర్లు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారం చేపట్టడం లాంటి అవకతవకలు జరిగాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో లాగా చట్ట వ్యతిరేకంగా నిర్వహించడాన్ని ఎన్నికల కమిషన్ నిరోధించాలన్నారు.

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | గురువారం నడిచిన దూరం: | 188వ రోజు శనివారం |
|---|---|---|
| 2496.5 కి.మీ. | 10.2 కి.మీ. | విజయవాడ ఈస్ట్/వెస్ట్/ సెంట్రల్ నియోజకవర్గాలు |

*సాయంత్రం*

2.00 - ఉండవల్లిలోని చంద్రబాబుగారి నివాసం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.
4.00 - ఉండవల్లి సీతానగరం వద్ద పాదయాత్ర 2500కి.మీ. చేరిక, శిలాఫలకం ఆవిష్కరణ.
4.30 - ప్రకాశం బ్యారేజి మీదుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోకి ప్రవేశం.
4.45 - విజయవాడ వన్ టౌన్ వినాయకగుడి వద్ద ఆర్యవైశ్యులతో సమావేశం.
4.55 - కాళేశ్వరరావు మార్కెట్‌లో హమాలీ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ.
5.05 - రైల్వేస్టేషన్ వద్ద ఎలక్ట్రికల్ వర్కర్లతో సమావేశం.
5.10 - పాదయాత్ర విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోకి ప్రవేశం.
5.15 - పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద స్థానికులతో మాటామంతీ.
5.30 - స్వర్ణప్యాలెస్ వద్ద ఆటో వర్కర్లతో సమావేశం.
5.45 - బీసెంట్ రోడ్డులో విజయవాడ బుక్ పబ్లిషర్లతో సమావేశం.
6.00 - విజయా టాకీస్‌వద్ద ముస్లిం సామాజికవర్గీయులతో భేటీ.
6.10 - కొత్తవంతెన సెంటర్‌లో బ్రాహ్మణ సామాజికవర్గీయులతో సమావేశం.
6.20 - సీతారాంపురం సిగ్నల్ జంక్షన్‌లో ఆర్ఎంపిలతో సమావేశం.
6.30 - చుట్టుగుంట సెంటర్‌లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లతో సమావేశం.
6.35 - పాదయాత్ర విజయవాడ ఈస్ట్ నియోజకవర్గంలోకి ప్రవేశం.
6.40 - విశాలాంధ్ర రోడ్డులో స్థానికులతో మాటామంతీ.
6.50 - మెట్రో మార్టు వద్ద స్థానికులతో మాటామంతీ.
8.05 - ఏ కన్వెన్షన్ సెంటర్ వద్ద విడిది కేంద్రంలో బస.



## మొదటి హ్యాట్రిక్ హీరో

తెలుగు చలన చిత్ర చరిత్రలో
సంసారం, పాతాళభైరవి,
మల్లీశ్వరి లాంటి వరుస
హిట్ చిత్రాలతో మొదటి
హ్యాట్రిక్ సాధించిన
కథానాయకుడు
అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




### విద్యలో 3వ స్థానం

నీతి ఆయోగ్ నివేదిక
ప్రకారం నాణ్యమైన విద్యలో
దేశంలోనే 3వ స్థానంలో
నవ్యాంధ్రను నిలిపారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## అన్నదాతల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

194 99% హామీల అమలు అంటే ఇదేనా?




వైఎస్సార్ రైతు భరోసా

నేడు

నాలుగున్నరేళ్లలో ఈ
నిధి కింద ఒక్కరైతునూ
ఆదుకోలేదు. పంట వేసే
ముందే మద్దతు ధర ప్రకటన
కాగితాలకే పరిమితం

**ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేసిన జగన్‌రెడ్డి**

చైతన్యరథం

# నాలుగేళ్లుగా రాష్ట్రంలో చీకటి పాలన



**కాపులకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ**

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాపుల కు న్యాయం చేసిన పార్టీ టీడీపీ. కాపుల్లో పేదరికం ఉంది. అందుకే వారి కోసం కాపు కార్పొరేషన్ పెట్టాను. కాపులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రయత్నం చేసిన పార్టీ టీడీపీ. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేయాలి అని చూశాను. అమలాపురం నియోజక వర్గంలో ఎమ్మెల్యే, అతని అనుచరులు అక్ర మాలకు పాల్పడుతున్నారు. పేదలకు భూముల విషయంలో అక్రమాలు చేశారు. ఇక్కడ లే అవుట్ వేయాలి అన్నా.. బిల్డింగ్ కట్టాలి అన్నా జే ట్యాక్స్ కట్టాల్సిందే. ఇలాం టి అక్రమాలు ప్రస్తుతం రాష్ట్రంలో ఒక ట్రెండ్‌గా మారాయి. టిడ్కో ఇళ్లు కూడా డబ్బులు తీసుకుని ఇచ్చారు. ఇలాంటి అక్ర మాలకు ఈ వైసీపీ నేతలు తెరతీశారు. చేనేత పరిశ్రమకు నాడు మనం న్యాయం చేశాం. మళ్లీ చేనేత పరిశ్రమను ఆదుకునేది టీడీపీనే.

- ◆ జగన్ ఒక క్యాన్సర్ గడ్డ.. త్వరగా వదిలించుకోవాలి
- ◆ ప్రజలను పేదలను చేసి.. కథలు చెబుతున్న ధనిక ముఖ్యమంత్రి
- ◆ కాపులకు న్యాయం చేసింది టీడీపీనే
- ◆ పచ్చటి కోనసీమలో వైసీపీ రాజకీయ చిచ్చు
- ◆ చిరుతలను కాదు.. ఇంటికొక కర్ర పెట్టుకుని వైసీపీ వాళ్లను తరమాలి
- ◆ అమలాపురం సభలో చంద్రబాబు

అమలాపురం: నాలుగేళ్లుగా రాష్ట్రంలో చీకటి పాలన సాగుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. దేశంలో ధనిక ముఖ్యమంత్రి ఈ జగన్... పేదవాడికి పెత్తందారుకి పోటీ అంటున్నాడని తప్పుబట్టారు.ప్రజలను పేదలను చేసి ఈ ముఖ్యమంత్రి కథలు చెపుతున్నాడన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో చంద్రబాబు నాయుడు రోడ్ షో నిర్వహించి అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. మూడు రోజులుగా కోనసీమ ప్రాంతంలో పర్యటిస్తున్నా..

అమలాపురం అభివృద్ధిజరిగింది అంటే బాలయోగి హయాంలోనేనన్నారు.యానాం ఎదుర్లంక బ్రిడ్జి,రైల్వే లైన్లు, ప్రభుత్వ భవనాలు అన్నీ బాలయోగి ఉన్న ప్పుడే వచ్చాయి. పచ్చటి కోనసీమలో వైసీపీ నేడు రాజకీయ చిచ్చుపెట్టింది. కోనసీమలో అక్రమ కేసులతో ఇబ్బందిపెట్టారు. చివరికి ఇక్కడ ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. అలాంటి పరిస్థితి తెచ్చింది ఈ ప్రభుత్వం. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, దళిత మంత్రికి సీఎం దగ్గరకనీస మర్యాదకూడాలేదు. దళితుడైన బాలయోగిని మనం లోక్‌సభ స్పీకర్‌ను చేశామని చంద్రబాబు గుర్తు చేశారు.

**జగన్ పాలనలో అందరి జీవితాలు నాశనం**

నాలుగేళ్లుగా రాష్ట్రంలో జగన్ చీకటి పాలన సాగిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే నేను ఒక్క విమర్శ చేయను. కానీ అలా లేదు. అందరి జీవితాలు నాశనం చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ఇల్లు గడప లేక పోతున్నారు. కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచారు. మన హయాంలో కరెంట్ చార్జీలు పెంచలేదు.మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్ చార్జీలుతగ్గిస్తాం. కరెంట్ సరఫరా కూడా సక్రమంగా ఉండడంలేదు. 200వచ్చే కరెంట్ బిల్లు 1000 అయ్యింది. వెయ్యి వచ్చే బిల్లు నాలుగు వేలు, 5 వేలు అయ్యింది. దీనికి కారణం ఎవరు. ఒక అవినీతి ముఖ్యమంత్రి వల్లనే ఈ పరిస్థితి వచ్చింది.జగన్ అమలాపురం వచ్చిఈ సభ చూడాలి.ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

**యథేచ్ఛగా ఇసుక దోపిడీ**

రాష్ట్రంలో ఇసుక మాఫియా తయారయింది. ఎక్కడికక్కడ ఇసుకాసురులు పుట్టుకొచ్చారు. ఇసుక కొండలు తయారు చేశారు.అక్రమ తవ్వకాలతో ఇసుకద్వారా కోట్లు కొల్లగొడుతున్నారు. దేవుడు ఇచ్చిన ఇసుకను కూడా ఈ దుర్మార్గులు దోచుకుంటున్నారు. గతంలో ఇసుక తవకాలు నిలిపి వేసి 40 లక్షల మంది ఉపాధి పోగొట్టారని చంద్ర బాబు అన్నారు.

**ఇంటికొక కర్రపెట్టుకుని వైసీపీ వాళ్లను తరమాలి**

ప్రజా ప్రతినిధులుగా గెలిచింది.... సేవ చేయడానికా... గుండు కొట్టించడానికా? కలియుగ దైవం వేంకటేశ్వరుని నడక దారిలో చిరుత పులులు వస్తే తరమటానికి భక్తులకు కర్రలు ఇస్తారట. చేతిలో కర్ర చూసి పులి పారిపోతుంది అని చెపుతున్నారు. పులిని తరమడం కాదు... ఇంటికొక కర్ర పెట్టుకుని ఈ వైసీపీ వాళ్లను తరమాలని చంద్రబాబు అన్నారు.

**పరిపాలన అంటే దోచుకోవడం కాదు... సేవ చేయడం**

జగన్ 98శాతం హామీలు నెరవేర్చాను అంటున్నాడు... కానీ 10నుంచి 14 శాతం హామీలు కూడా నెరవేరలేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తిఅయ్యి ఉంటే గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. పరిపాలన అంటే దోచుకోవడం కాదు... సేవ చేయడం. నేను నాడు రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేశాను. జగన్ రూ. 3 వేలు ఇస్తాను అన్నాడు. ఇప్పటికీ చేయలేదు. జగన్ పెన్షన్ పెంచకపోవడం వల్ల ఒక్కో పెన్షన్ దారుడికి 30 వేలు నష్టం. అన్న క్యాంటీన్ పెడితే దాన్ని జగన్ మూసేశాడు. 450రూపాయిలలో అన్న క్యాంటీన్‌తో నెల అంతా గడిచిపోయేది. పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ తన బొమ్మ వేస్తాడు అంట. ఇది మీ అబ్బ సొమ్మా....మన తాత ముత్తాతల ఆస్తిపై జగన్ బొమ్మలు ఏంటి. నిద్ర లేవగానే ఎన్టీఆర్ బొమ్మ చూస్తే స్ఫూర్తి వస్తుంది. జగన్ బొమ్మ చూస్తే ఏమి వస్తుందని చంద్రబాబు అన్నారు.

**జగన్ మీ బిడ్డ కాదు.... క్యాన్సర్ గడ్డ**

జగన్ ఇప్పుడు నా ఎస్సీలు, నా బీసీలు అంటున్నాడు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని కాపాడుతూనే జగన్ మళ్లీ నా ఎస్సీలు అంటున్నాడు.తల్లి చెల్లికి న్యాయం చేయని జగన్ ప్రజలకు న్యాయం చేస్తాడా. బాబాయిని చంపేసిన జగన్ మీ బిడ్డ కాదు... క్యాన్సర్ గడ్డ. క్యాన్సర్ గడ్డను వది లించుకోవాలి. చిత్తుచిత్తుగా ఓడించాలి. ఏమారకుండా రాష్ట్రం నుంచి పంపించాలి. జగన్ పాలనలో ఉద్యో గాలు లేవు. జాబ్ క్యాలెండర్ లేదు. మళ్లీ జాబురావాలి అంటే బాబురావాలి. అదీ మన సత్తా. అదీ మన బ్రాండు.మన సైన్యం యువత... వారి భవి ష్యత్‌కు నాదీ గ్యారెంటీ. నాడు ప్రత్యేక హోదా కోసం జగన్ నంగి నంగి మాటలు చెప్పాడు. 25మంది ఎంపీలను ఇస్తే అంద రికీ ఉద్యోగాలు అన్నాడు. గెలిచాక ఏం చేశాడు. మరి ప్రత్యేక హోదా తెచ్చాడా... విభజన హామీలకోసం ప్రయత్నం చేశాడా. ఢిల్లీలో ఒక్క సారి అయినా వైసీపీ ఎంపీలు రాష్ట్రం గురించి మాట్లాడారా. ఇవన్నీ ప్రశ్నిస్తే మనపై కేసులు పెడుతున్నాడు. చివరికి నా పై కూడా హత్యాయత్నం కేసు పెట్టారు. అమలాపురంలో ఒక్క అభివృద్ధి పని జరిగిందా...ఈ ప్రాంతంలో ఏ కొబ్బరి రైతు అయినాఆనందంగా ఉన్నాడా. జామ కాయ 10రూపాయలు... కానీ కొబ్బరి కాయ 4రూపాయలకు కొంటున్నారు. ఇలా అయితే రైతు ఎలా బతుకుతాడు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కొబ్బరి రైతాంగాన్ని ఆదు కుంటాం. ఆక్వా రైతులు ఇప్పుడు వెంటి లేటర్ మీద ఉన్నారు. జగన్ యూనిట్ విద్యుత్ 1.50రూపాయలకు ఇస్తాను అన్నా డు. కానీ ఆక్వా జోన్ నాన్ ఆక్వాజోన్ అని చెప్పి ఆ హామీని ఎగ్గొట్టాడు. యూనిట్ 4.50రూపాయలు చేశాడు. రొయ్యల ఫీడ్ ధరలు పెరిగాయి. మార్కెట్ సెస్ పెరి గింది. నీటి పన్ను కూడా పెంచి ఆక్వాను నాశనం చేశాడు. తెలుగు దేశం వచ్చిన తరవా త మళ్లీ ఆక్వా రైతుల ను ఆదుకుంటాం. జగన్‌కు ఎక్స్‌పైరీ డేట్ వచ్చింది. ఆక్వా రంగానికి టీడీపీ న్యాయం చేస్తుంది. కాటన్ నీళ్లు ఇచ్చాడు అని కాట న్ దొరను ఆదరిస్తారు. మంచి చేస్తే ఆరాధి స్తారు. చెడు చేస్తే ప్రజలు తోలు తీస్తారు. రాష్ట్రంలో ధాన్యానికి మద్దతు ధర లేదు. చివరికి గోనె సంచులు కూడా ఇవ్వలేదు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరు వాత రైతును రాజును చేస్తా.

**మహిళల కోసం మహాశక్తి**

మహిళల కష్టాల కోసం మహాశక్తి అనే కార్యక్రమం ప్రకటించాను. ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తా. ఆడబిడ్డ, తల్లికి వందనం పథకాలు అమలు చేస్తా. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా. రైతుకు అన్నదాత పథకం కింద 20వేలు ఇస్తా. ప్రతి ఇంటికి మంచి నీరు ఉచితంగా అందిస్తా. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తా. పీ 4 విధానం ద్వారా పేదరికం నిర్మూలిస్తానని చంద్ర బాబు ప్రకటించారు.

**పోలీసులకూ న్యాయం చేస్తాం**

ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసులకు కూడా జగన్ అన్యాయం చేశాడు. పోలీసులకు కూడా టీడీపీ వచ్చిన తరువాత న్యాయంచేస్తా. ప్రభుత్వ ఉద్యోగులకు నాడు న్యాయం చేశా... మన ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.



అమలాపురంలో టీడీపీ హయాంలో పార్లమెంట్ నమూనాలో నిర్మించిన ఆర్డీవో కార్యాలయం వద్ద సెల్ఫీ దిగిన టీడీపీ అధినేత.

## మద్యంతో ప్రజల రక్తం తాగుతున్నారు

మద్య నిషేధం అని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చి రేట్లుపెంచాడని చంద్రబాబు విమర్శించారు. మగవారిని తాగించి ఇంటి ఆదాయం అంతా లాగేస్తున్నాడు. మద్యం పేరుతో ప్రజల రక్తం తాగే జలగ జగన్‌మోహన్‌రెడ్డి. మద్యం షాపుల్లో ఎందుకు డిజిటల్ చెల్లింపుల ద్వారా డబ్బులు తీసుకోవడం లేదు. అమ్మకాలు చేసిన డబ్బు అంతా ఎక్కడికి పోతుంది.

ఈ సైకో సీఎంకు మీ బలహీ నత అర్థం అయ్యింది. అందుకే దోచుకుంటున్నాడు. ఇంటిపన్ను పెంచాడు... కొత్తగా చెత్తపన్ను తెచ్చాడు.నాడు మనం సిమెంట్ రోడ్లు వేశాం... వీధి దీపాలు పెట్టాం. ఇప్పుడు కనీసం రోడ్లపై గోతుల రిపేర్లు కూడా చేయడంలేదు. వ్యవస్థలను నాశనంచేసిన జగన్...5 ఏళ్ల నుంచి రోడ్లు కూడా వేయలేకపోతున్నాడు. బుద్ధి లేని ఈ సీఎం ప్రజలకు దెబ్బతిన్న రోడ్ల ద్వారా నరకాన్ని చూపిస్తున్నాడు.సాగు నీటి కాలువల్లో పూడికలు తీయలేదు. లాకులకు గ్రీజ్‌కూడా రాయలేదు. కాలువల నిర్వహణ సరిగాలేక చివరి భూములకు నీరు రావడంలేదు. ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేయడంవల్లనే ఈ దుస్థితి వచ్చింది.రాష్ట్రంశాశ్వతం...ఈ ముఖ్యమంత్రి శాశ్వతం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# టీడీపీ హయాంలోనే మహిళకు మకుటం

- ఈ ముఖ్యమంత్రి మహిళా ద్రోహి
- పనిలో ఆనందం వెతుక్కుంటా.. అందుకే అలసట రాదు
- నా ఆలోచనలతో లబ్ధిపొందిన వాళ్లే ప్రజల్లో చైతన్యం తేవాలి
- మహిళా ప్రగతి కోసం చర్చా వేదికలో చంద్రబాబు







అమలాపురం: మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడి, వారిని అన్నిరంగాల్లో ముందు నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆడబిడ్డల్ని మగవాళ్లతో సమానంగా నిలపాలని ఆలోచించిన మొట్టమొదటి నాయకుడు దివంగత ఎన్టీఆర్. ఆస్తిలో సమానహక్కు కల్పించడంతో పాటు, చదువులో కూడా ఆడబిడ్డలు ముందుండేలా చేసిన గొప్ప వ్యక్తి. మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన ఘనుడు. స్థానికసంస్థల్లో వారికి 9శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఆయనిచ్చిన రిజర్వేషన్లు నేడు 50 శాతానికి చేరాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం నిర్వహించిన మహిళా ప్రగతికోసం చర్చావేదిక కార్యక్రమంలో చంద్రబాబుమాట్లాడుతూ ఉద్యోగాల్లో, రాజకీయాల్లో మహిళల్ని ముందుకు నడిపించిన పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. డ్వాక్రా సంఘాలతో తెలుగు మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేసేలా నిర్ణయాలు తీసుకున్నాను. నేడు ఆడబిడ్డలు తమ తెలి వితేటలు, శక్తిసామర్థ్యాలతో మగాళ్ల కంటే అధికంగా సంపాదిస్తున్నారు. మెదడుతో పని చేయడంలో మహిళలే ముందున్నారు. నాలెడ్జ్ ఎకానమీలో మహిళలదే పైచేయి. ఇంటిని చక్కదిద్దినట్టే, సమాజాన్ని తీర్చిదిద్ద డంలో వారిదే ప్రధాన భూమిక. బ్లడ్ సర్క్యులేషన్ ఆడవాళ్లకు కుడివైపు ఉంటే, మగాళ్లకు ఎడమ వైపు ఉంటుంది. అది కూడా మహిళల ఎదుగుదల, సృష్టి రహస్యానికి ఒక ముఖ్య కారణం.

భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో మొదటిది మహాశక్తి పథకం. మహిళలకు టీడీపీ ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పడమే మహాశక్తి లక్ష్యం. మీ శక్తిని (మహిళాశక్తి) మీరే ఒక్కోసారి తక్కువగా అంచనా వేసుకుంటారు. మీ శక్తిని మీకు తెలియచేయడమే మహాశక్తి పథకం ప్రధానోద్దేశమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆదర్శంగా నిలవాలన్నదే నా ఆలోచన

తెలుగు మహిళలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నదే నా ఆలోచన అని చంద్రబాబు చెప్పారు. దానినుంచి పుట్టిందే మహాశక్తి కార్యక్రమం. తల్లికి వందనం కింద ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, ఒక్కొక్కరికీ రూ.15వేల చొప్పున అందిస్తాను.

ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున, సంవత్సరానికి రూ.18 వేలు అందిస్తాను. ఆ సొమ్ముని సద్వినియోగం చేసుకొని ఏటేటా ఎలా పెంచుకోవాలో కూడా మీకు తెలియచేస్తాను. తెలివి తేటలు, సమర్థత ఉంటే ఎంతస్థాయికి వెళ్లొచ్చో, పేదల్ని ఎలాఆదుకోవచ్చో చూపిస్తాను.

దీపంపథకంలో భాగంగా ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం కూడా మహాశక్తిలోభాగం చేశాను. ప్రతి ఇంటికి ఉచితంగా సురక్షిత మంచినీరు అందిస్తాను. వీటన్నింటిని మించింది పేదరిక నిర్మూలన. ఒకప్పుడు చిన్న చిన్న అవసరాల కోసం భర్తల్ని, తల్లిదండ్రుల్ని డబ్బులు అడిగిన మహిళలు.. నేడు వారికే ఇచ్చే స్థాయికివచ్చారు. అదీ నేను వారికిచ్చిన చేయూత. ఇప్పుడు మీరున్నస్థానంతో సంతృప్తిపడకుండా మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలన్నదే నా ఆలోచన అని చంద్రబాబు అన్నారు.

## సమర్థ నాయకత్వం ఉంటే సాధ్యం కానిది లేదు

సాధారణ కుటుంబంలో పుట్టిన జీఎంసీ బాలయోగి ఏ స్థానానికి వెళ్లారో, ఎంత అభివృద్ధి చేశారో చూస్తున్నాం. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నేను మీ ముందున్నాను. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు. ఈ ప్రభుత్వంలో అంతా రివర్స్‌లో నడుస్తోంది. మహిళలకు రక్షణలేదు. యువతకు ఉపాధి,ఉద్యోగాలు లేవు. తల్లిదండ్రులు తమ బిడ్డలు కళ్ల ముందే ఉండాలని కోరుకుంటున్నారు. ఇంటినుంచే పనిచేస్తూ కుటుంబాలు పోషించుకునే స్థాయికి యువతకు ఉపాధి కల్పిస్తాను. మహిళంతా ఒక రాఖీని 45రోజుల పాటు పూజించి చేతికి కంకణంలా కట్టుకొని ఏపని మొదలు పెట్టి నా విజయం సాధిస్తారు. అదే మిమ్మల్ని మంత్రదండంలా ముందుకు నడిపిస్తుంది. దానికి కావాల్సింది ఆత్మ విశ్వాసమే. సమైక్య రాష్ట్రంలో డ్వాక్రాసంఘాల్ని ఏర్పాటు చేశాను. 95లక్షల మందితో వీటిని ఏర్పాటు చేశాం. వీళ్లందరికీ గతంలో పసుపు కుంకుమ కింద ఒక్కొ క్కరికి రూ.10వేలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో వేశాం. స్త్రీనిధి కిందడ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణ పరిమితి పెంచి, రూ.28,614కోట్ల రుణాలు విడుదలచేశాం. రూ.2,514 కోట్ల వడ్డీని మాఫీ చేశాం. ప్రతి డ్వాక్రా సంఘానికి రూ.20వేల వరకు ఆర్థిక సహాయం అందించామని చంద్రబాబు చెప్పారు. 1996 లో సూపర్ సైక్లోన్ వచ్చినప్పుడు కొన్ని వేల మంది చనిపోయారు. ఆ రోజు ఉదయం నేను హడావిడిగా ఇక్కడకు వచ్చి చూస్తే, వ్యవస్థ మొత్తం చిన్నాభిన్నమైంది. నన్ను వెళ్లొద్దని, ప్రాణాపాయమని అడ్డుకున్నారు. అయినా లెక్కచేయకుండా ప్రజల్ని కాపాడటానికి ఇక్కడికి వచ్చాను. పరిస్థితి అంతా గమనించి, సెక్రటేరియట్ మొత్తాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటుచేసి, ప్రతి కుటుంబానికి న్యాయం చేశాకే తిరిగి హైదరాబాద్ వెళ్లాను. అదీ నా పట్టుదల అని చంద్రబాబు అన్నారు.

## పదేపదే అబద్ధాలతో వ్యవస్థలు నాశనం

ఈ సైకో ముఖ్యమంత్రి ఇస్తున్నానన్న పథకాలపై మార్కులు వేస్తే పదికి 2 మార్కులు కూడా రావు. అమ్మఒడి అందరికీ ఇచ్చాడా? ఇవ్వకపోతే 10కి 10 మార్కులు పడతాయా? రూ.15 వేలు ఇస్తానని చెప్పి, రూ.13వేలు ఇస్తున్నాడు. పేదలందరికీ ఇళ్లు అన్నాడు.. ఇచ్చాడా? మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి, ఈ దుర్మార్గుడు ఆడవాళ్ల పుస్తెలు తెంపుతున్నాడు. డ్వాక్రా గ్రూపుల బకాయిలు మొత్తం చెల్లిస్తానని చెప్పి, చేశాడా? పింఛన్లు రూ.3వేలు చేశాడా? ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళల పింఛన్ వయో పరిమితి 45ఏళ్లకు తగ్గిస్తాను అన్నాడు. తగ్గించాడా? రూ.200 పింఛన్‌ని రూ.2వేలు చేసింది నేను. పెళ్లికానుక సాయాన్ని రూ.లక్షకు పెంచుతానన్నాడు.. పెంచాడా? అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచాడా? 10కి 2మార్కులు కూడా రావు. ఇలాంటి ముఖ్యమంత్రి మహిళా ద్రోహి కాదా? పేదల ద్రోహి కాదా? సిగ్గులేకుండా 98శాతం హామీలు అమలుచేశానంటున్నాడు. పదేపదే అబద్ధాలతో వ్యవస్థల్ని నాశనం చేశాడు. ప్రజల్ని మోసగించాడు. యువతకు జాబ్ క్యాలెండర్ లేదు. పోలవరం లేదు. అమరావతి లేదని చంద్రబాబు అన్నారు.

## మహిళల ప్రశ్నలు...
## అభిప్రాయాలపై చంద్రబాబు స్పందన

**ప్రశ్న:** ఇంత వయసులో ఇంత ఉత్సాహంగా ఎలా పనిచేస్తున్నారు. మీకు అలసట రాదా? (నీలిమ)

**చంద్రబాబు స్పందన:** ఏ పని అనుకుంటే అపని చేయాలన్న ఆలోచనముఖ్యం. పనిలో ఆనందం వెతుక్కుంటే ఎప్పుడూ అలసట ఉండదు. రాబోయే రోజుల్లో పేదరికంలేని సమాజంచూడాలన్నదే నాలక్ష్యం. దానికోసం ఏం చేయడానికైనా, ఎంతసేపు పని చేయడానికైనా నేను సిద్ధమే. రాబోయే 30ఏళ్లలో భారత దేశం ఎలా ఉంటుంది.. నా రాష్ట్రం ఎంతగా అభివృద్ధి చెందుతుంది అన్నదే నా ఆలోచన. విజన్ అన్నప్పుడు నన్ను తప్పుపట్టారు. నా ఆలోచనను 420 అన్న వాళ్లు నిజంగా 420లుగా మిగిలిపోయారు. నేను చెప్పింది నమ్మని వారు ఇప్పటికీ అక్కడే ఉండిపోయారు. నమ్మిన వారు ఊహించని విధంగా ముందుకెళ్లారు.

**ప్రశ్న :** మీ విజన్‌ను తప్పుపట్టిన వారు ఎందరో. కానీ హైదరాబాద్ చూశాక, అక్కడ మీరు సృష్టించిన వాతావరణంలో పనిచేశాక నా ఆలోచన మారింది (చందన-ఉద్యోగిని)

**చంద్రబాబు స్పందన:** నా ఆలోచనలతో లబ్ధిపొందిన మీలాంటి వాళ్లు బయటకు రావడంలేదు. దానివల్ల మోసాలు, అబద్ధాలు త్వరగా ప్రజల్లోకి వెళ్తున్నాయి. వాస్తవం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీలాంటి వాళ్లపైనే ఉంది. సమాజంలో మీరుకూడా భాగమని గుర్తించండి. ఇక్కడున్న మహిళలంతా ఒక్కొక్కరు 10 మందిలో మార్పు తీసుకురావాలి. సోషల్ మీడియాను కూడా సద్వినియోగం చేసుకోండి. ఇప్పుడు విజన్ 2047అంటున్నా..దానికోసం పదేళ్లపాటు నాకు సహకరించండి. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్-1 గా నిలుపుతాను.

**ప్రశ్న:** అంగన్ వాడీ కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. చాలా కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు లేవు. పనిభారం ఎక్కువైందని, పిల్లలకు మంచి ఆహారం అందించలేక పోతున్నామని, జీతాలు సరిగా రావడంలేదని అంగన్ వాడీ సిబ్బంది బాధ పడుతున్నారు. పిల్లలకు పెట్టే ఆహారం రుచిచూశాను. చాలా దారుణంగా ఉంది. (మాచవరం సర్పంచ్)

**చంద్రబాబు స్పందన:** అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు టీడీపీ ప్రభుత్వమే పెంచింది. జీతాలు పెంచలేదని అడిగిన వాళ్లపై లాఠీఛార్జ్ చేయించారు. నేను ఉన్నప్పుడు అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్ల లకు మంచి పౌష్టికాహారం అందించాం. గర్భం దాల్చింది మొదలు ప్రసవం వరకు మహిళలకు అన్ని రకాల సాయం అందించాం. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, ఎన్టీఆర్ బేబీ కిట్లు, శిశు సురక్షా,బాలామృతం వంటి పథకాలు అందించాం. ప్రభుత్వ సొమ్ముతో శీమంతాలు, అన్నప్రాసనలు జరి పించాం. ఆడబిడ్డలకు రూ.50వేల పెళ్లికానుక అందించా. 7ఐటీడీఏల్లో 120 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. ఆడబిడ్డ లకు శానిటరీ న్యాప్ కిన్స్ ఉచితంగా అందించాం. పనిప్రదేశాల్లో వారికిఇబ్బంది ఉండకూడదని భావించాం. 8,9,10 తరగతుల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు అందించాను. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీ టీములు ఏర్పాటు చేశాను. ఫోర్త్ లయన్ యాప్ ప్రవేశపెట్టాను. దాన్ని ఇప్పుడు దిశాయాప్‌గా మార్చారు. టీడీపీ ప్రభుత్వం రాగానే అంగన్ వాడీ కేంద్రాలను కచ్చితంగా బలోపేతం చేస్తాం.

**ప్రశ్న:** ఆక్వారంగంపై ఆధారపడి బతికే వాళ్లే ఈ ప్రాంతంలో ఎక్కువ. ఆ రంగంపై ఆధారపడి మహిళలు తలెత్తుకుని బతికారు. కానీ నేడు ఆక్వారంగంపై విద్యుత్ బిల్లుల భారం ఎక్కువైంది. రాష్ట్రానికి ఆదాయం అందించే గొప్పరంగం పూర్తిగా నాశనమైంది. వ్యవసాయం కూడా బాగాలేదు.

**చంద్రబాబు స్పందన:** ఆక్వా రైతులు, కొబ్బరి రైతులు,వరి పండించే వాళ్లు ఇక్కడ ఎక్కువ. ఆక్వా రైతుల్ని ఈ ప్రభుత్వం మోసగించింది. యూనిట్ విద్యుత్ నేను రూ.2లకు అందిస్తే, రూ.1.50 పైసలకు ఇస్తామని చెప్పి, నాన్ జోన్ పేరుతో రూ.4.50 పైసలకు పెంచారు. నీటి తీరువా ధర పెంచారు. ఫీడ్ ధర విపరీ తంగా పెంచారు. టీడీపీ ప్రభుత్వం రాగానే ధరలు తగ్గిస్తాను.

**ప్రశ్న:** మా డ్వాక్రా సంఘం సొమ్ము 60 లక్షలు ఒకామె కాజేసింది. వైసీపీ నేతలు ఆమెకు అండగా ఉండి కాపాడుతున్నారు. టీడీపీ వాళ్లమని రూ.60 లక్షల సొమ్ము ఇవ్వడంలేదు. (పేరూరు డ్వాక్రా మహిళ)

**చంద్రబాబు స్పందన:** రూపాయి రూపాయి పోగుచేసుకున్న సొమ్ము, కనక దుర్గ అనే డ్వాక్రా యానిమేటర్ స్వాహా చేసింది. మీకు అండగా ఉంటానమ్మా. దీనిపై సంబంధిత అధికారులకు లేఖరాస్తాను. మీ డబ్బులు మీకు ఇప్పించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుంది.

**ప్రశ్న:** ఈ ప్రభుత్వం వచ్చాక పరిశ్రములు, కంపెనీలు వెళ్లగొట్టింది. మీరు అధికారంలోకి వచ్చాక అవి తరలిపోకుండా ఏదైనా కొత్త పాలసీ తీసుకొస్తారా?

**చంద్రబాబు స్పందన:** సైతాన్, సైకో రాష్ట్రంలో ఉంటేఎవరైనా రావడానికి భయపడతారు. వీళ్లు చేసే అరాచకాలు.. దుర్మార్గాలే అందుకు కారణం. తెలుగుదేశంపార్టీ రాగానే పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చి, మన పిల్లలకు మంచి భవిష్యత్ అందిస్తా అని చంద్రబాబు హామీ ఇచ్చారు.







# నియంత, పెత్తందారుపై పోరాడుతున్నా: లోకేష్



దోపిడీని మేం ఆధారాలతో సహాబయట పెట్టాం. ప్రజల సొమ్ము కొట్టేసి, దాన్ని ఎటునుంచి ఎటు మళ్లించి, తిరిగి తన ఖజానాకు చేరేలా చేశాడో కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాం. న్యాయస్థానాల ముందు రుజువు చేశాం. దాంతో ఆయన 16 నెలలు జైల్లో ఉండి వచ్చాడన్నారు.

## ఎవరినీ వదిలిపెట్టను

ఈ ప్రభుత్వం,ఈ ముఖ్యమంత్రి, వైసీపీ నేతలు నాపై అనేక ఆరోపణలు చేశారు. ఇప్పటికీ చేస్తున్నారని లోకేష్ తెలిపారు. వారు చేసిన ఆరోపణల్లో మొదటిది పింక్ డైమండ్.. అలానే రూ.6లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డామని, ఫైబర్ గ్రిడ్‌లో కుంభకోణానికి పాల్పడ్డామని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో కుంభకోణమని, అస్తి తగాదా వల్ల మా పిన్ని చనిపోయారని, మంత్రిగా ఉన్నప్పుడు నేను ఐటీ కంపెనీలకు ఇచ్చిన ఇన్సెంటివ్‌ల్లో కూడా అవినీతి జరిగిందన్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో ఏకంగా నేను ఒక్కడినే రూ.25 లక్షల ప్రజల సొమ్ముని చిరుతిళ్ల కోసం ఖర్చుపెట్టానని నీతిమాలిన ఆరోపణలు చేశారు. అంతటితో ఆగకుండా నాపై, నా కుటుంబంపై నీచాతినీచంగా వ్యక్తిగత ఆరోపణలు చేశారు. దారుణాతి దారుణంగా సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. ఇలా బరితెగించి ప్రవర్తించిన వారినెవ్వరినీ వదిలిపెట్టను. నాపైన, మాపార్టీపైన, మా నాయకుల పైన ఇంతకుముందు చేసినట్టు నిరాధార ఆరోపణలుచేసి, నీతిమాలిన విషప్రచారం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు. గతంలో లాగా అలా చేసేవారిని వదిలేస్తామనుకుంటే అంతకంటే మూర్ఖత్వం మరోటి ఉండదని హెచ్చరిస్తున్నా. వైసీపీవాళ్లైనా,ఇతరులైనా, ఎలాంటి ప్రసార మాధ్యమాలైనా ఎలాంటి ఆరోపణలు చేసినా వాటిని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. యువగళం పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యేల అవినీతిని నేను ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతున్నాను. అది మాపార్టీ ద్వారా నేను నేర్చుకున్న చిత్తశుద్ధి..క్రమశిక్షణ. నాపై, నా కుటుంబంపై, మా పార్టీపై విషప్రచారం చేసే వ్యక్తులతో పాటు, మీడియా, సోషల్ మీడియాను కూడా వదలపెట్టను.

## ఎప్పుడూ ప్రజాధనం జోలికి వెళ్లలేదు.. హద్దులు మీరి ప్రవర్తించలేదు

రాజశేఖర్‌రెడ్డి 6 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి లక్ష కోట్లకు పైగా ప్రజాధనాన్ని లూటీ చేశాడని లోకేష్ స్పష్టం చేశారు. మా తాత గారు, తండ్రి దాదాపు 22 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రులుగా ఉన్నారు. కానీ ఏనాడు నేను హద్దులు మీరి ప్రవర్తించలేదు.ప్రజాధనం జోలికి వెళ్లడం.. ప్రజల్ని ఇబ్బంది పెట్టడం చేయలేదు. అదీ మాకున్న క్రమశిక్షణ. అలానే ప్రతి ఏటా మా ఆస్తులు ప్రకటిస్తున్నాం. నిజంగా నేను తప్పుచేస్తే మొదట నన్ను జైలుకు పంపేది నా తండ్రేనని గర్వంగా చెప్పగలను. సమాజహితం, ప్రజలకోసం పనిచేసే కుటుంబం మాది. వైసీపీ నేతలు, ఆ పార్టీకి అంటకాగే కొందరు తప్పుడు మనుషులు నాపై చేసిన నిరాధార ఆరోపణలు రుజువు చేయాలని, లేకుంటే చట్టపరంగా శిక్షించాలని కోరుతూ న్యాయస్థానాల్ని ఆశ్రయించానని లోకేష్ ప్పారు.

## పోసాని కృష్ణమురళి సమాధానం చెప్పేవరకు వదిలిపెట్టను

గతంలో వైసీపీనేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఒక టీవీ ఛానెల్లో మాట్లాడుతూ, కంతేరు వద్ద నాకు 14 ఎకరాల భూమిఉందని చెప్పారు. అప్పుడే ఆయనకు నేను లీగల్ నోటీసులు పంపాను. రెండుసార్లు నేను పంపిన లీగల్ నోటీసుల్ని ఆయన స్వీకరించకుండా తిరస్కరించారు. ఎందుకు తిరస్కరించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎవరో విసిరే బిస్కట్లకు ఆశపడి, ఇష్టమొచ్చినట్టు మీరు బురదజల్లితే మేం తుడుచుకోవాలా అని ప్రశ్నిస్తున్నా. 14 ఎకరాలు నాకుంటే, ప్రభుత్వంలో ఉన్న వీళ్లు దానికి సంబంధించిన ఆధారాలను ఎందుకు బయటపెట్టడంలేదు? అందుకే పోసాని కృష్ణమురళిపై పరువునష్టం దావా వేశాను. నాపై చేసిన నిరాధార ఆరోపణలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, రూ.5కోట్ల నష్టపరిహారం చెల్లించాలని దావాలో పేర్కొన్నాను. గతంలో సాక్షి మీడియాపై కూడా నేను పరువునష్టం దావా వేశాను. ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేసేవారు ఎవరైనా సరే .. వారిని వదిలిపెట్టనని లోకేష్ స్పష్టం చేశారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ స్పందించారు.

## నేనంటే జగన్‌కు భయం

లోకేశ్ అంటే జగన్‌కు భయం. గతంలో నేను అమెరికాలో చదివినప్పుడు కూడా నా చదువుకు సంబంధించిన ఫీజులు ఎవరో కట్టారని దుష్ప్రచారం చేయించాడు.కష్టపడి చదివింది కూడా ఎవరోచదివించారని చెప్పే దుస్థితికి వచ్చారు. కానీ నా చదువుకు అయిన ఖర్చులు,వాటికి సంబంధించిన రసీదుల్ని చంద్రబాబుగారు అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. అప్పుడు నేను రాజకీయాల్లోకి రాకూడదనిఅలా విషప్రచారం చేశారు.వచ్చాకకూడా అదే కొనసాగిస్తున్నారు.వైసీపీ కుక్కల్ని ఎలాకట్టడిచేయాలో తన కుబాగా తెలుసునని లోకేష్ స్పష్టంచేశారు.

## యువగళం పాదయాత్రకు ముందున్న లోకేష్.. ఇప్పుడున్న లోకేశ్ వేరు...

యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పటి లోకేశ్‌కు, ఇప్పటి లోకేశ్‌కు చాలా తేడా వచ్చింది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏంచేయాలనే దానిపై స్పష్టత వచ్చింది. కర్నూలు పార్లమెంట్లోని ప్రజా సమస్యలు.. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యలపై అవగాహన వచ్చింది. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని ప్రజల సమస్యలు గ్రహించాను. అధికారంలోకి వచ్చాక యువగళం లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని లోకేష్ చెప్పారు.

## గిట్టనివారిని వేధించడం.. దాడులు చేయడమే సైకో లక్షణం

ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు స్పందించినా వారిపై దాడులు చేస్తున్నారు. మార్గదర్శి సంస్థ స్థాపించి 62ఏళ్లు. ఏనాడూ ఏ ఒక్క డిపాజిట్ దారుడు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఈనాడు సంస్థ తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తోందన్న అక్కసుతోనే మార్గదర్శిపై దాడులు చేయిస్తున్నారు. ఆ ఒక్క సంస్థే కాదు... అనేక మీడియా సంస్థలపై, విలేకరులపై కూడా దాడులు చేసి వేధిస్తున్నారు కదా! ఇది వరకే చెప్పాను జగన్‌రెడ్డి ఒక సైకో అని. సైకో మనస్తత్వం ఏమిటంటే ఎవరైతే తనకు గిట్టరో వారిని వేధించి ఆనందిస్తాడు. తల్లి, చెల్లిని మెడపట్టి గెంటేశాడు. బాబాయ్‌ని చంపించి, ఆ నేరాన్ని ఇతరులపైకి నెట్టి ఎన్నికల్లో గెలిచాడు. పరిశ్రమల్ని తన్ని తరిమేస్తున్నాడు. యువత ఉద్యోగ, ఉపాధిలేక మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతిపక్షంలో ఉన్నా మంగళగిరి ప్రజల కోసం సొంతడబ్బుతో 27 పథకాలు పెట్టాను

కరకట్ట కమలహాసన్‌ని సూటిగా ఒక్కటే ప్రశ్నిస్తున్నా.ఎన్నికలకు ముందు కొండ, వాగు పోరంబోకు భూములు, ఇతర భూముల్ని రెగ్యులరైజ్ చేయించి, ప్రజలకు పట్టాలిప్పిస్తానని చెప్పాడు. ఆ హామీ ఏమైంది? ఇక్కడినుంచి 100 మీటర్ల దూరంలో ఉన్న మెయిన్ రోడ్డుపై బహిరంగసభ పెట్టి అమరావతి ఎక్కడికీ పోదన్నాడు. అదే వ్యక్తి అసెంబ్లీలో మూడురాజధానుల బిల్లు పెట్టినప్పుడు అనుకూలంగా ఎందుకు ఓటేశాడు? నేను ఓడిపోయినా ఇక్కడే ఆయన కంటే ఎక్కువగా ప్రజల్లో ఉన్నాను. మంగళగిరి ప్రజలకోసం నా సొంత డబ్బుతో 27 పథకాలు అమలు చేస్తున్నాను. నా నియోజకవర్గ ప్రజలపై నాకున్న అభిమానం అలాంటిది. రామకృష్ణారెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంగళగిరిలో అభివృద్ధికి అడ్డుపడ్డాడు. ఇప్పుడు నేను చేస్తున్నది తప్పు అంటున్నాడు. పాదయాత్రలో ఉన్నా.. నా మనసంతా మంగళగిరిలోనే ఉంటుంది. మంగళగిరి నియోజకవర్గంలోకి వచ్చాక నేను చేసిన మంచిని, అభివృద్ధిని చెప్పి, ప్రజలతో సెల్ఫీలు దిగాను. అలానే తాను చేసింది చెప్పుకొని సెల్ఫీలు దిగే ధైర్యం రామకృష్ణారెడ్డికి ఉందా అని సవాల్ చేస్తున్నా. మంగళగిరిలో ఇది చేశామని ప్రభుత్వమైనా చెప్పవచ్చు. 2024లో మంగళగిరిలోనే పోటీచేస్తా.. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనంత మెజారిటీతో గెలుస్తా. 9నెలలు ఆగితే కరకట్ట కమలహాసన్‌ని ఇక్కడి ప్రజలే ఇంటికి పంపిస్తారు. ఎమ్మెల్యేగా 10ఏళ్లుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజలే నాతో మొరపెట్టుకున్నారు. నేను మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలతో ఒక శిలాఫలకం వేస్తున్నాను. అధికారంలోకి రాగానే అన్నింటినీ నెరవేరుస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## ప్రజలకోసం పోరాడే మాపై ఆంక్షలా... థర్డ్ గ్రేడ్ సినిమాలు తీసేవాళ్లకు అనుమతులా?

కొందరు అధికారుల వల్ల వ్యవస్థలకే చెడ్డపేరు వస్తోంది.యువగళం పాదయాత్రలో ఇబ్బంది పెట్టింది చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి. విజయవాడ అయినా, మరో చోట అయినా శాంతియుత ర్యాలీ చేయడానికి మాకు ఎలాంటి అనుమతులు అవసరంలేదు. రాజ్యాంగం ప్రకారమే మేం వ్యవహరిస్తున్నాం. నేను వెళ్లేదారిలో మమల్ని రెచ్చగొట్టేలా, మా నాయకుడిని కించపరిచేలా ఫ్లెక్సీలు కడితే మేం ఎలా ఊరుకుంటాం? వాళ్ల నాయకుడు..వాళ్ల ప్రభుత్వం చేసింది చెప్పుకోమనండి. మాకేం ఇబ్బంది లేదు. మేం ఎక్కడా ఎప్పుడూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా ప్రవర్తించలేదు. వైసీపీ కార్యాలయాల ముందు నుంచే నడుస్తూ వచ్చాను. కేవలం లోకేశ్‌ను ఇబ్బంది పెట్టడానికే ఆంక్షలు అంటున్నారు.థర్డ్ గ్రేడ్ సినిమాలు తీసే రామ్‌గోపాల్ వర్మకు అనుమతి ఇస్తారు.. ప్రజలకోసం పోరాడే మాపై మాత్రంఆంక్షలా? ముఖ్యమంత్రి బయటకు వస్తే దుకాణాలు మూసేసి,ప్రజల్ని ఇబ్బంది పెడుతారు..మేం నడిస్తే మాత్రం ఆంక్షలా? లోకేశ్ అంబేద్కర్ రాజ్యాంగాన్నే నమ్ముకున్నాడని లోకేష్ విమర్శించారు.

## మెడికల్ సీట్ల అమ్మకానికి సంబంధించిన జీవోల్ని రద్దుచేస్తాం..

మెడికల్ కళాశాలలకు సంబంధించి అడ్డగోలుగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల తాలూకా జీవోలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రద్దు చేస్తుంది. ప్రభుత్వం మెడికల్ కళాశాలల్లో సీట్లు అమ్ముకోవడ మేంటి? రాత్రి పూట ఆత్మలతో మాట్లాడి, తెల్లారాక జీవోలు ఇస్తే ఇలానే ఉంటుంది. ప్రజల ఇబ్బందులు.. సమస్యలు పట్టని ప్రభుత్వం కూడా ఒకప్రభుత్వమేనా అని లోకేష్ ప్రశ్నించారు.

## ఎప్పుడూ చంద్రబాబే ముఖ్యమంత్రి....

తప్పుడు వార్తలురాసినా.. దుష్ప్రచారం చేసినా ఎక్కడ లోకేశ్ తమ చీటిచింపుతాడో అని వైసీపీ నేతలు, వారి తొత్తులుగా పని చేసే మీడియా భయపడుతోంది. 2024 నుంచి 2029 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబే ఉంటారు. తర్వాత కూడా ఎప్పుడూ ప్రజలఆశీర్వాదంతో ఆయనే ముఖ్యమంత్రి అవుతారని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

## దేశంలోని ముఖ్యమంత్రులందరికంటే పరమవేస్ట్ ముఖ్యమంత్రి ఈయనే

మంగళగిరి నియోజకవర్గమైనా, మరో లైనా ఎక్కడపెట్టుబడులు పెడితే, అక్కడి యువతకే ఉపాధికల్పనలో తొలిప్రాధాన్యత ఇస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనే మా ప్రధాన లక్ష్యం. నిరుద్యోగుల్ని కులం.. మతమని విభజించడం వైసీపీకే చెల్లింది. కులప్రస్తావన వల్లేరాష్ట్రం ఇప్పుడు 30ఏళ్లు వెనక్కు వెళ్లింది. కియా పరిశ్రమ ఏర్పాటు చేసింది టీడీపీ నియోజకవర్గంలో. కావాలనే ఈదుర్మార్గులు కులం,మతం,ప్రాంతం అంటూ ప్రజలమధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వ సలహాదారుల్లో ఇతర కులాలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదు? టీడీపీ హయాంలో అన్నివర్గాలకు ప్రాధాన్యత ఇచ్చాం. కులాన్ని దృష్టిలో పెట్టుకొని టీడీపీ ఎప్పుడూ పనిచేయలేదు. రాజధాని అమరావతి మొత్తం రిజర్వడ్ నియోజకవర్గాల పరిధిలోనే ఉంది. ఎస్సీ ఎస్టీలు... బీసీలు..మైనారిటీలు ఎవరిగురించైనా బహిరంగంగా వారి మధ్య చర్చించే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? 5 వేల రూపాయల ఉద్యోగాలుకాకుండా ఈ నాలుగున్నరేళ్లలో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పమనండి. మేం తీసుకొచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పోతుంటే బాధగా ఉంది. అడ్డగోలుగా దోపిడీ చేస్తున్న ఈ ముఖ్యమంత్రికి వచ్చిన నష్టమేం లేదు. అధికారంలో ఉంటాడు.. దోచుకుంటాడు..రేపు ప్రజలు ఛీకొడితే కనిపించకుండా పోతాడు. కులం.. మతం.. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్‌రెడ్డి లక్ష్యం. అతనికి సిగ్గు లేదు.. అతని చుట్టూ ఉండే మంత్రులు, సీనియర్ నేతలకు అయినా మతి ఉండాలిగా? ఎలా ఉండాల్సిన రాష్ట్రాన్ని... ఎలా మార్చాడని తలుచుకుంటే యువకుడిగా చాలా బాధవేస్తోంది.

నాలుగేళ్ల మూడునెలల్లో ఒక్కటంటే ఒక్క పరిశ్రమ తీసుకొచ్చా రా? కోడిగుడ్డు మంత్రికి సిగ్గుందా? పక్క రాష్ట్రాలకు వెళ్లి, తాను ముఖ్యమంత్రినని చెప్పుకునే ధైర్యం జగన్‌రెడ్డికి లేదు. దేశంలోని ముఖ్యమంత్రులందరి కంటే ఈయన పరమ వేస్ట్. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మాత్రమే కుల రాజకీయాలు కావాలని లోకేశ్ తేల్చిచెప్పారు.



చైతన్యరథం

# మహాశక్తి ద్వారా మహిళలకు సంక్షేమం

**గిద్దలూరు పట్టణంలో మహాశక్తి కార్యక్రమం**



గిద్దలూరు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా, గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో శుక్రవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలను మహిళలకు వివరించారు. ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి కరప్రతాలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డిని మద్దతుగా నిలిచి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మహిళా సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల టీడీపీ అధ్యక్షురాలు బొంతా లక్ష్మీదేవి, చిటికెన లలిత, కోటేశ్వరమ్మ, నంద్యాల వరలక్ష్మి, గుంటూరి రవణమ్మ, నల్లబోతుల రవణమ్మ మరియు పట్టణ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడలో టీడీపీ ఫ్లెక్సీలు తొలగింపు

**- మున్సిపల్ కార్యాలయం వద్ద నేతల ఆందోళన**



విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయం ఎదుట టీడీపీ నేతలు ఆందోళనకు దిగారు. యువగళం పాదయాత్ర విజయవాడలోకి ప్రవేశిస్తున్న తరుణంలో టీడీపీ నేతలకు లోకేష్ కు స్వాగతం పలికేందుకు శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు నగరంలో అనేక చోట్ల ఫ్లెక్సీలు కట్టారు. అయితే మున్సిపల్ అధికారులు వాటిని తొలగించారు. దీనిపై టీడీపీ నేతలు మండిపడ్డుతున్నారు. నగర మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. లోకేశ్ పాదయాత్ర సందర్భంగా తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడం అన్యాయమని, మున్సిపల్ కమిషనర్ వైసీపీ ఏజెంట్?లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ జెండాలు తొలగించిన అధికారులు.. వైసీపీ జెండాలు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. వైసీపీ ఏజెంట్లుగా పని చేసే అధికారులకు టీడీపీ వచ్చాక బుద్ధి చెబుతామని, టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలు తొలగిస్తే ఊరుకోమని హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో బ్యానర్లు తొలగించడమేంటి? అని టీడీపీ కార్పొరేటర్ బాలస్వామి మండిపడ్డారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# గంజాయి ప్రదేశ్‌గా రాష్ట్రం.. నేరాలన్నీ ఆ మత్తులోనే

**పట్టించుకోని ముఖ్యమంత్రి: సయ్యద్ రఫి**

అమరావతి (చైతన్యరథం): అన్నపూర్ణగా పేరుపొందిన రాష్ట్రం నేడు గంజాయి ప్రదేశ్‌గా మారిపోయిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫి ఆరోపించారు. ఏ రాష్ట్రంలో గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీ లోనే దొరుకుతున్నాయన్నారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, అనకాపలి, కందుకూరు గంజాయి అక్రమ రవాణాకి పేరుగాంచాయన్నారు. టీడీపీ హయాంలో గంజాయి బ్యాచ్‌ని ఉక్కు పాదంతో అణచివేశామన్నారు. చంద్రబాబునాయుడు గంజాయి ఉత్పత్తి జరగకుండా అదుపుచేశారు. నేడు జగన్ పట్టించుకోవడంలేదు. లిక్విడ్ గంజాయి కూడా వస్తోంది. రాష్ట్రంలో గంజాయి సిగరెట్లు కూడా సరఫరా అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా నేరస్థులు గంజాయి మత్తులోనే దారుణాలకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోందన్నారు. తాజాగా గురువారం రాత్రి కృష్ణా జిల్లా పెనమలూరులో షేక్ రఫి అనే యువకుడిని గంజాయి మత్తులో జోగుతున్న యల్లారెడ్డి, అనిల్, డాన్ బాష అనే ముగ్గురు పొడిచి చంపేశారు. అంతకుముందు రఫి నమాజుకు వెళ్తుండగా ఈ ముగ్గురు గంజాయి మత్తులో నాగరాజ అనే వ్యక్తితో గొడవపడుతుంటే రఫి అడ్డుపడి గొడవపడొద్దని చెప్పాడు. అది మనసులో పెట్టుకున్న గంజాయి బ్యాచ్.. పెనమలూరు సెంటర్‌కు వచ్చిన షేక్ రఫిని అదే రాత్రి కత్తులతో పొడిచి చంపారు. అ ముగ్గురిపై నాగరాజ అనే వ్యక్తి అంతకుముందే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసినప్పుడు వారిని అరెస్టు చేసివుంటే రఫి ప్రాణాలు పోయేవికాదు. ఈ సంఘటన వెలుగులోకి వచ్చాక టీడీపీ నాయకులు, ముస్లిం సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మృతుడి శవాన్ని పెట్టి ధర్నా చేశాయి. ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే పట్టించుకోలేదు. ఈ విషయం వార్తల్లో రావడంతో రఫి తల్లిదండ్రులను తెలుగు దేశం అధినేత చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. ఈ సంఘటనపై సీఎం జగన్ ఇంతవరకు



మాట్లాడకపోవడం చాలా అన్యాయం.. రఫి కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదు. రఫి విషయంలోనే కాదు. ఏ సంఘటన జరిగినా ముఖ్యమంత్రి మాట్లాడరు. రఫి మృతి ప్రభుత్వ వైఫల్యంలో భాగమే. ప్రభుత్వం గంజాయిని అదుపుచేయలేకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. రఫి హత్య ప్రభుత్వ హత్యగానే భావించాలి. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని రోడ్డుపాలైన రఫి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. 25 లక్షలు ఇవ్వాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నామని రఫి అన్నారు.

10వ తరగతి చదివే పిల్లవాడు కూడా గంజాయి సేవిస్తున్నాడు. ఇటీవల ఇంటర్మీడియట్ చదివే పిల్లల వద్ద 3 కేజీల గంజాయి దొరికింది. మరోచోట కేజీ గంజాయిని ఇబ్రహీంపట్నం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చివరికి తిరుపతి తిరుమలలో కూడా గంజాయి యథేచ్ఛగా సరఫరా అవుతోంది. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గంజాయి సాగు, రవాణాలో వైసీపీ నేతల హస్తం ఉన్నట్లు ఎప్పుడో రుజువైంది. గంజాయి ఎప్పుడు పట్టుబడ్డా వైసీపీవారి పేర్లే బయటికి వస్తున్నాయి. ప్రభుత్వం చూసీ చూడనట్లు వదిలేస్తోంది. 2021లో గంజాయి అక్రమ రవాణాలో ఏపీ మొదటి స్థానంలో ఉందని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో తేల్చింది. దేశం మొత్తంలో 50 శాతం గంజాయి ఆంధ్రప్రదేశ్ నుంచే సరఫరా అవుతోంది. రేపల్లె రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం మీద భర్త, పిల్లలతో కలిసి పడుకున్న ఓ వివాహితపై ముగ్గురు సామూహిక అత్యాచారం చేశారు. ఈ నేరాలు గంజాయి సేవించడం వల్లనే జరుగుతున్నాయని హోం మంత్రి తానేటి వనిత స్వయంగా చెప్పారు. 2021లో 270 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరంతా గంజాయి సేవించడం వల్లనే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు నివేదికలో తేలింది. టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు శ్రీసిటీ, విశాఖ పట్నంలలో పారిశ్రామిక హబ్ లను ఏర్పాటు చేశారు. ఇప్పుడు జగన్ హయాంలో గంజాయి హబ్ లు వెలిశాయి. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, బెంగళూరు, కేరళల్లో పట్టుబడిన గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందని ఆరా తీయగా ఆంధ్రప్రదేశ్ నుండి అని తేలింది. రాష్ట్రంలో గంజాయిని ఇలాగే వదిలేస్తారా? లేక అదుపు చేస్తారో సీఎం చెప్పాలి. నామమాత్రంగా చర్యలు తీసుకుంటే సరిపోదు. సమూలంగా కంట్రోల్ చేయాలి. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో గంజాయి సాగు, రవాణా విపరీతంగా పెరిగింది. సీఎం ఎందుకు అరికట్టలేకపోయారు? ఆంధ్రప్రదేశ్ ఒక్క గంజాయికే కాకుండా ఎఫిడ్రిన్, హెరాయిన్, కొకైన్, గంజాయిలకు కూడా కేరాఫ్ అడ్రస్ గా మారింది. యువత మత్తులో జోగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. వీటన్నింటిని గమనిస్తే ముఖ్యమంత్రి వీటిని ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది. రాష్ట్రంలో ఆన్ లైన్, కొరియర్ ద్వారా కూడా గంజాయి దొరుకుతోంది. ఈ గంజాయి వల్ల అనేక మంది జీవితాలు నాశనమైపోతున్నాయి. రాష్ట్రంలో యువశక్తి నిర్వీర్యమైపోతోంది. తాడేపల్లి ప్యాలెస్‌కి కూత వేట దూరంలో ఒకడు గంజాయి సేవించి ఒక వికలాంగురాలి పై అత్యాచారం చేసి హత్య చేశాడు. సీతానగరంలో పెళ్లి చేసుకోబోయే జంటను భయపెట్టి ఆ అమ్మాయిని ఇద్దరు దుండగులు లాక్కెళ్లి అత్యాచారం చేసిన సంఘటన జరిగింది. ఇంతవరకు వారిని పట్టుకున్న పాపాన పోలేదు. ఏ నేరస్థుడిని పట్టుకున్నా వారు గంజాయి సేవించి ఉంటున్నారని రూఢీ అయింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గంజాయిపై సమీక్ష చేసి చర్యలు తీసుకుంటారా? లేక ఇలాగే వదిలేసి యువతను పాడు చేస్తారా అని రఫి ప్రశ్నించారు.

# వైసీపీని వీడనున్న గన్నవరం నేత యార్లగడ్డ

**- చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇస్తే కలుస్తానని వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): కృష్ణా జిల్లా గన్నవరం రాజకీయాలు వేడెక్కాయి. గత ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకట్రావు ఆ పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. అక్కడ రాజకీయం ప్రస్తుతం వల్లభనేని వంశీ వర్సెస్ యార్లగడ్డ వెంకట్రావు అన్నట్టుగా సాగుతోంది. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వల్లభనేని వంశీ.. ఆ తర్వాత వైసీపీకి సానుభూతిపరుడిగా మారిపోవడమే ఇందుకు కారణం. ఈ సారి గన్నవరం వైసీపీ టికెట్ వంశీకే ఇస్తారంటూ గత కొంతకాలంగా ప్రచారం సాగుతోంది. ఈ వార్తల నేపథ్యంలో మరోసారి టికెట్ వస్తుందో లేదోనన్న సందిగ్ధంతో యార్లగడ్డ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనిపై స్పష్టత తీసుకునేందుకు వైసీపీ అధిష్టానంతో మంతనాలు జరిపినా అటు నుంచి మాత్రం ఎలాంటి స్పందనా లేకపోవడంతో అయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఇందులో భాగంగానే యార్లగడ్డ తన అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీని వీడి తెలుగు దేశం గూటికి చేరాలని నిర్ణయం తీసుకున్నారు. మీడియా ముఖంగా టీడీపీ అధినేత చంద్రబాబు అపాయింట్‌మెంట్ కోరారు. తాను గన్నవరం అభ్యర్థిగా సరిపోతాననుకుంటే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉంటే నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కూడా శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి ప్రవేశించనుంది. అగ్రిడీ లోకేష్ నుంచి కూడా యార్లగడ్డకు సానుకూల సంకేతాలు వచ్చినట్లు చర్చ నడుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో యార్లగడ్డ సైకిలెక్కడం ఖాయమనిపిస్తోంది.

### సజ్జల వ్యాఖ్యలు బాధ కలిగించాయి

నేను టికెట్ కావాలని అడిగితే పార్టీ పెద్దలకు ఏం అర్థం అయిందో నాకు తెలియటం లేదు.. ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యలు బాధకు గురి చేశాయని అనుచరులు, అభిమానుల ఆత్మీయ సమావేశంలో యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. కేడీసీసీ బ్యాంక్‌ను అభివృద్ధి చేసినా పనికి రాను అని పక్కన పెట్టారు. టీడీపీ కంచుకోట గన్నవరంలో వైసీపీ గెలుపు కోసం కృషి చేశాను. గన్నవరం అభ్యర్థిగా నేను సరిపోను అని అన్నారు. పార్టీ కోసం ఇంత సేవ చేస్తే నాకు ఈ దుస్థితి వస్తుందని అనుకోలేదు. 2019లో సరిపోయిన నా బలం.. ఇప్పుడెందుకు సరిపోదు. మూడేళ్లుగా నాకు ప్రత్యామ్నాయం చూపలేదు. తడి గుడ్డతో గొంతు కోశారని ఆత్మీయ సమావేశంలో పేర్కొన్నారు.

### త్వరలోనే చంద్రబాబును కలుస్తాను

త్వరలోనే చంద్రబాబును కలుస్తాను. అపాయింట్‌మెంట్ ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నా. టీడీపీ.. టికెట్ ఇస్తుందో లేదో నాకు తెలియదు. జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోయినా.. ఆయన్ని అసెంబ్లీలో కలుస్తాను. వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి జగన్, గన్నవరం నుంచి నేనూ గెలిచి అసెంబ్లీలో కలుస్తాను." అని యార్లగడ్డ వ్యాఖ్యానించారు.

# గిరిజనుల సంక్షేమంపై సజ్జల పచ్చి అబద్ధాలు చెబుతున్నారు

- కుంభా రవిబాబుకి ఎమ్మెల్సీ ఇస్తే గిరిజనజాతి మొత్తం అభివృద్ధి చెందినట్లా?
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తే...గర్భిణులను నేటికీ డోలీల్లో ఎందుకు తరలిస్తున్నారు
- చనిపోయిన బిడ్డల శవాలను సైకిళ్లపై తీసుకెళ్లే పరిస్థితులు రాష్ట్రంలో ఎందుకున్నాయి?
- ధ్వజమెత్తిన టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్



అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్సీల ప్రమాణస్వీకార కార్యక్రమంలో జగన్ రెడ్డి సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి సొంత డబ్బా కొట్టుకున్నారు.. గిరిజన సంక్షేమంపై పచ్చి అబద్ధాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేశారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్ విమర్శించారు. అటవీ భూములపై గిరిజనులకు హక్కులు కల్పిస్తూ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు 4.5 లక్షల ఎక్కరాలకు ఇచ్చినట్లు అబద్ధాలను అద్దంలో పెట్టిచూపించే ప్రయత్నం చేశారని శుక్రవారం ఒక ప్రకటనలో ధారు నాయక్ పేర్కొన్నారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో 4.5 లక్షల ఎకరాలు కాదుకదా 4 వేల ఎకరాలకు కూడా గిరిజనులకు హక్కులు కల్పించలేదు. పైగా పెసా చట్టాన్ని ఉల్లంఘించి హైడ్రో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో లక్షలాది గిరజనుల భూములను బడా కంపెనీలకు ధారాదత్తం చేసి గిరిజనుల పొట్టికొట్టిన ప్రభుత్వం ఇది. ఒక గిరిజనుడికి (కుంభా రవిబాబు) ఒక ఎమ్మెల్సీ ఇచ్చి గిరిజన జాతి మొత్తం అభివృద్ధి చెందినట్లు మాట్లాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ పార్లమెంటు జనరల్ స్థానం నుంచి గిరిజనుడైన చందూలాల్‌ను పార్లమెంటుకు పంపిన ఘనత టీడీపీ అధినేం చంద్రబాబుది. జనరల్ స్థానం నుంచి ఒక గిరిజనుడిని శాసనసభకు గానీ, పార్లమెంటుకు గానీ పంపే ధైర్యం వైకాపా ప్రభుత్వానికి ఉందా? ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకే టీచర్ ఉద్యోగాల ఇవ్వాలని నాడు ఎన్టీఆర్ తీసుకొచ్చిన జీఓ నెం.3 ని చంద్రబాబు కొనసాగించారు. ఆ జీవోను సుప్రీంకోర్టు కొట్టివేస్తే కనీసం స్పందించని వైకాపా ప్రభుత్వానికి గిరిజన సంక్షేమంపై మాట్లాడే హక్కు ఉందా? విద్యా, వైద్య రంగంలో వైసీపీ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తే...ఏజెన్సీ ప్రాంతాల్లో గర్భిణులను నేటికీ డోలీల్లో ఆసుపత్రులకు ఎందుకు తరలించాల్సి వస్తోంది.. చనిపోయిన బిడ్డల శవాలను సైకిళ్లపై తీసుకెళ్లే పరిస్థితులు రాష్ట్రంలో ఎందుకున్నాయి? రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన ఎస్టీ కమిషన్‌ను సైతం రాజకీయాలకు అడ్డగా మార్చారు. అదే చంద్రబాబు నాయుడు పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి దళిత-గిరిజనుల రక్షణ కోసం 16 జీవోలను ఒకేసారి విడుదల చేసారు. అదీ చిత్తశుద్ధి అంటే. 16 గిరిజన పథకాలను రద్దు చేసి వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని పాతరేసిన హీన ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వమని గిరిజనులు చెప్పుకుంటున్నారు. గిరిజన బిడ్డలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రద్దు చేసి వారికి ఉపాధి లేకుండా చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎప్పుడు దించుదామా అని గిరిజనులు ఎదురు చూస్తున్నారని ధారు నాయక్ స్పష్టం చేశారు.

## నెల్లూరులో ఓటర్ వెరిఫికేషన్... పాల్గొన్న మాజీమంత్రి నారాయణ

- క్షేత్ర స్థాయిలో టీడీపీ బలంగా ఉంది
- ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాం



నెల్లూరు (చైతన్యరథం): క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ఓటర్ వెరిఫికేషన్‌పై నెల్లూరు నగర నియోజకవర్గంలో తానే స్వయంగా ఇంటింటికి తిరుగుతున్నాను అని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరం13వ డివిజన్ యలమవారిదిన్నెలో శుక్రవారం డోర్ టూ డోర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, ఆయన కుమార్తె సింధూర పాల్గొన్నారు. నారాయణనే స్వయంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్నారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని.. అందుకే స్వయంగా నేనే ఇంటింటికి తిరుగుతున్నానని చెప్పారు. చనిపోయిన వారి పేర్లను కొన్ని చోట్ల తొలగించడం లేదని.. మరి కొన్ని చోట్ల కొత్త ఓట్లు యాడ్ చేయడం లేదన్నారు. మార్పులు, చేర్పులకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో అవన్నీ దగ్గరుండి చూసుకుంటున్నామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో టీడీపీ బలంగా ఉండటంతో.. క్లస్టర్ ఇంచార్జీలు, బీఎల్‌ఏలు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. యాడ్ చేయాల్సిన బూత్ నెంబర్లను నారాయణ మీడియా ముందు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొత్స కుటుంబం కోసం ఇచ్చిన జీవో రద్దు చేయాలి : కిమిడి నాగార్జున



విజయనగరం (చైతన్యరథం): బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో మంత్రి బొత్స కుటుంబానికి ప్రభుత్వం భూ కేటాయింపు చేసిందని టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు కిమిడి నాగార్జున తెలిపారు. వివాదాస్పదమైన మంత్రి బొత్సకు భూ కేటాయింపులు చేశారన్నారు. బొబ్బిలి పరిశ్రమల వాడలో మంత్రి బొత్స సోదరులకు చెందిన సత్యా బయో కెమికల్స్ కంపెనీకి 30 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని కిమిడి నాగార్జున వెల్లడించారు. ఏపీఐఐసీ లెక్కల ప్రకారం ఎకరా 80 లక్షలకుపైగా విలువ చేసే భూమిని ఎకరా పది లక్షలకు కేటాయించడాన్ని ఖండిస్తున్నామన్నారు. బొత్స కుటుంబం కోసం ఇచ్చిన జీవో రద్దు చేయాలని కిమిడి నాగార్జున పేర్కొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న కూనరవికుమార్

ఆముదాలవలస (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విజన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. కృష్ణాపురం (గారపేట) గ్రామంలో గురువారం మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధ్వంస పాలనలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే శక్తి, సామర్థ్యం చంద్ర బాబుకే ఉందన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటుతో మహిళలకు గుర్తింపు తీసు కువచ్చిన చంద్రబాబు, వారు మరింత ఆర్థిక స్వావలంబన సాధించేలా మహాశక్తి పేరుతో కొన్ని సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఎంపీటీసీలు బాడాన హారిక, అనకాపల్లి వాణి, మాజీ పొందూరు సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి, నాయకులు శంకరభాస్కర్, వండాన మురళి, చింతాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులో భాగంగానే మార్గదర్శిపై సీఐడీ దాడులు

### జగన్ రెడ్డి ప్రోద్బలంతోనే కేసులు : బుద్ధ నాగజగదీశ్వరరావు



అనకాపల్లి(చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రోద్బలంతో మార్గదర్శిపై సీఐడీ దాడులు జరుపుతున్నారని, ఇది అన్యాయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు దినపత్రికలో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు వస్తున్నాయన్న అక్కసుతో మార్గదర్శిపై ప్రభుత్వం కక్ష తీర్చుకుంటోందని ఆరోపించారు. తప్పు చేస్తున్న సీఐడీ అధికారులు, పోలీసులు భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని నాగజగదీశ్వరరావు అన్నారు. విలేకరుల రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్, పట్టణ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావటం ఖాయం

**జగన్ భయపెట్టి దోచుకుంటున్నారు: పవన్**

విశాఖపట్టణం (చైతన్యరథం) : రాష్ట్రంలో వచ్చే ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం రావటం ఖాయమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సీఎం జగన్ అడ్డగోలుగా ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రం నేరాలకు నిలయంగా మారిందన్నారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బేరీజు వేసి చూసుకుంటే గత టీడీపీ ప్రభుత్వమే మెరుగనిపిస్తోందన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించి తీరతామన్నారు. ముఖ్యమంత్రి పదవి స్వీకరించేందుకు తాను సిద్ధమేనని, అయితే అది ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటుందన్నారు. ఓట్లు చీలకూడదనే ఉద్దేశ్యంతోనే తాను ఉన్నానన్నారు. ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామన్నారు.

### భయపెట్టి దోచుకుంటున్నారు

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పక్కా వ్యాపారిలా మారిపోయాడని, నేరపూరిత మనస్తత్వంతో అందరినీ భయపెట్టి దోచుకుంటున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. వైసీపీ వచ్చాక రాష్ట్రంలో నేరాలు వ్యవస్థీకృతమయ్యాయన్నారు. రాష్ట్రంలో మైనింగ్ దోపిడీ పెరిగిందని, వైసీపీ నేతలు ఉత్తరాంధ్ర వనరులు దోచేస్తున్నారన్నారు.



లాటరైట్ అని చెప్పి బాక్సైట్ తవ్వుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. జగన్ నివాసం ఉండే తాడేపల్లిలో సైతం నేరాలు పెరిగిపోయాయన్నారు. బాధితులు పోలీసుల వద్దకు వెళ్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే గురువారం నిర్వహించిన జనవాణిలో తన వద్దకు 400 పిటిషన్లు వచ్చాయన్నారు. బాధితులను కేసులు ఉపసంహరించుకోమని పోలీసులే చెప్పడం బాధాకరమన్నారు. 2004 నుండి కొనుగోలు చేసిన భూమి కోసమే విశాఖకు వస్తున్నారని జగన్‌పై విమర్శలు గుప్పించారు. ఉత్తరాంధ్ర వనరులను దోచేస్తే అడిగేవారు లేరన్నారు. ఉత్తరాంధ్రలో భూదోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్రం నేరాలకు నిలయంగా మారిందన్నారు. చిత్తూరులో ఒకేరోజు చాలామంది బాలికలు అదృశ్యమైతే, ఏ ఆధారాలతో మాట్లాడుతున్నారని అడుగుతున్నారని వాపోయారు. అందుకే పోలీస్ స్టేషన్ వరకు రాకముందే తన వద్దకు పెద్ద ఎత్తున పిటిషన్లు వచ్చాయన్నారు. ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం లోపమని కూడా అంటున్నారన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం పన్నులమయం చేసిందన్నారు. గ్రీన్ ట్యాక్స్ కూడా వసూలు చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల్లో చైతన్యం ఉన్నప్పటికీ, కొంతమంది నాయకుల చేతుల్లో ఉండిపోయారన్నారు. మహిళలపై లైంగిక దాడి జరిగితే హోంమంత్రి వచ్చి తల్లిదండ్రుల పెంపకం తప్పు, దొంగతనం చేయడానికి వచ్చి అలా చేశాడని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర భూములు దోపిడీకి గురవుతున్నాయన్నారు. ఎంతమంది బిడ్డలు ఉన్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారని, ఎంత కరెంట్ వాడుకున్నా ఉచితమని చెప్పి ఇప్పుడు వేల రూపాయల బిల్లులు వేస్తున్నారు.

# చంద్రబాబు విజన్ 2047-జగన్ విజన్-420!

దేశానికి అయినా, రాష్ట్రానికి అయినా సమర్థత, అంకితభావం, దూరదృష్టి, చిత్తశుద్ధి, క్యారెక్టర్ ఉన్న నాయకుడు కావాలి. సామాన్యుడి ప్రాథమిక అవసరాలు తీర్చి, మౌలిక సదుపాయాలు సమకూర్చి, సామాజిక న్యాయం పాటించి, సమగ్రాభివృద్ధికి సమర్థనేత ఉన్ననాడే సుపరిపాలన ద్వారా సమాజాభివృద్ధి చెందగలదు. ఏదైనా సాహసోపేతమైన పని మొదలు పెట్టాలి అంటే ధైర్యం కావాలి. ఆ పని పూర్తి చెయ్యడానికి పట్టుదల, సమర్థత, అంకిత భావం వున్న నాయకుడు కావాలి. గొప్పగా చెప్పడం కాదు నేడు విజన్ అనే పదం వినగానే గుర్తుకు వచ్చేది మాజీ సియం చంద్రబాబు. 1998లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు స్పష్టమైన విజన్ 2020 డాక్యుమెంటును రూపొందించారు. విజన్‌లేని కార్యాచరణ కాలక్షేపం అవుతుందన్న ఆలోచనతో విజన్ రూపొందించిన దేశంలో మొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు. అందులో ఎన్నో బృహత్తరమైన లక్ష్యాలను ప్రజల ముందుంచి 2020 నాటికల్లా రాష్ట్ర ప్రజలంతా అద్భుత అవకాశాలతో జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా సుసంపన్నమైన అభివృద్ధిని రాష్ట్రం సాధించాలన్న దృఢ దీక్షతో లక్ష్యాలు నిర్దేశించారు. విజన్ 2020 దార్శనిక పత్రం అద్భుత ఫలితాలు చూపెట్టింది. అప్పుడు చంద్రబాబు విజన్ గురించి మాట్లాడినప్పుడు కొందరు విమర్శించారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. తర్వాత చంద్రబాబు విజన్ విమర్శించిన వారినుంచే ప్రశంసలు వచ్చాయి. స్పష్టమైన ప్రణాళికను రూపొందించిన విజన్ 2020 డాక్యుమెంట్‌కు అనుగుణంగా ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు రూపొందించి సాంకేతిక పరిజ్ఞానంతో 1995- 2004 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిని పరుగులు తీయించారు చంద్రబాబు. దానికి ప్రత్యక్ష సాక్ష్యమే హైదరాబాద్లో కొత్తగా ఏర్పాటు అయిన సైబరాబాద్ మహానగరం. 1995లో ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడ్డా కొత్తగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు తాను పరిష్కరించలేనంతటి సమస్యలున్నాయని భావించలేదు. బెదిరిపోలేదు. కాలం కలిసిరాని సమయంలో ఆర్థిక పరిస్థితులు, కరువుకాటకాలు ఇబ్బందులు పెట్టినా సమర్థవంతంగా పరిపాలించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక శక్తిగా నిలపడం కోసం పరిపాలన రంగంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకొని ఆర్థిక సంస్కరణలు చేపట్టి రాష్ట్ర ఆదాయం పెంచారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమని ఆత్మవిశ్వాసంతో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు అందించే స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు, సహజ వనరులు, మానవ వనరులు అభివృద్ధి పర్చడానికి ప్రవేశపెట్టిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వడంతో 1996నుండి 2004 వరకు పరిపాలనలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది.

తర్వాత రాష్ట్ర విభజన అనంతరం ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్‌ను కూడా 2014-19 మధ్య అభివృద్ధి చేసేందుకు దేశంలో మూడు అగ్రగామి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటి రాష్ట్రంగా మార్చేందుకు 2029 డాక్యుమెంట్‌ను తయారు చేసి కార్యాచరణ ప్రారంభించడంతో దేశంలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ 11.2 శాతం వృద్ధి రేటు సాధించింది. దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా ఎదగాలన్న లక్ష్యాన్ని నిర్దేశించారు. అందులో ఎంతో బృహత్తరమైన లక్ష్యాలను ప్రజల ముందుంచి 2029 నాటికల్లా రాష్ట్ర ప్రజలంతా అద్భుత అవకాశాలతో జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా అద్భుత రాజధాని నిర్మాణం, దారిద్ర్య నిర్మూలన, బలహీనవర్గాల రక్షణ, అందరికీ విద్య, ఉపాధి అవకాశం, ఆరోగ్యవంతమైన సమాజం, చిన్న కుటుంబాలను ప్రోత్సహించడం, శిశు సంక్షేమం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు ఆకర్షించడం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం,నదుల అనుసంధానం, వ్యవసాయం, పారిశ్రామికరంగాలు ప్రోత్సహించి యువతకి చేయూతనివ్వడం, పంట దిగుబడులు పెంచేందుకు ఆధునిక పద్ధతులు రైతులు అవలంబించేలా ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా పచ్చని చెట్లతో ఆరోగ్య జీవనానికి అనువుగా మలచడం, పారదర్శకంగా, జవాబుదారీ పరిపాలన, పరిపాలనలో ప్రజలకు మరింత భాగస్వామ్యం కల్పించడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు పర్యాటక రంగం వంటి రంగాలను అభివృద్ధి చెయ్యడం కోసం ఈ రంగాలకు ఆ ప్రణాళికలో ప్రాధాన్యత కల్పించారు. ఆ విధంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు. మౌలిక సదుపాయాలు, ప్రధాన రంగాలు అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి నిరంతరం సంపూర్ణంగా కొనసాగే విధంగా 2022 - 2029 పటిష్టమైన ప్రణాళికను తయారు చేశారు చంద్రబాబు.

నేడు అదే స్ఫూర్తితో భారతదేశాన్ని అన్ని రంగాల్లో విశ్వగురువుగా ఆవిష్కరించే లక్ష్యంతో పంచ వ్యూహాలతో విజన్ డాక్యుమెంట్ ను రూపొందించారు చంద్రబాబు.ఆయన ఏర్పాటు చేసిన గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫార్మ ఫర్మేషన్ ఈ విజన్ డాక్యుమెంట్ ను రూపొందించింది.100 సంవత్సరాల స్వతంత్ర భారతాన్ని భారత శతాబ్దంగా తీర్చి తీద్దేందుకు ప్రతి భారతీయుడు దీక్ష బూనాలని, భారతదేశం విశ్వ ఆర్థిక గురు కావడానికి జీ.ఎఫ్.ఎస్.టి అయిదు వ్యూహాలను రూపొందించింది. దానిని ఏంతో మంది నిపుణులు అధ్యయనం చేసి వారి సూచనల తర్వాత సిద్ధం చేసిన విజన్-2047 డాక్యుమెంట్‌ను విడుదల చేశారు చంద్రబాబు. దేశప్రజల సామర్థ్యం, నైపుణ్యం, యువశక్తి కారణంగా జీ-20 సభ్యదేశాల కన్నా దేశ ఆర్థికవృద్ధి రేటు అగ్రస్థానంలో ఉందని, ఇదే పురోగతి కొనసాగితే రానున్న రోజుల్లో అమెరికా, చైనా తర్వాత భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యం కలిగి ఉండటం వేరు,దానిని ఉపయోగించు కొని గెలుపు సాధించాలని, అందుకే నిర్దిష్టమైన ప్రణాళిక రూపొం దించుకొని దానిని అనుసరిస్తూ గెలుపు బాటలో నడవడానికి అలవాటుగా మార్చుకో వాలన్నారు చంద్రబాబు. గ్లోబల్ ఎకానమీగా భారత ఆర్థిక వ్యవస్థ ఎదగడం, గ్లోబల్ సిటిజన్లు భారతీయులు మారడం, అందులో ముఖ్యంగా తెలుగువారు ప్రపంచ దేశాల్లో వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ, ఐటీ వంటి రంగాల్లో వేగంగా ముందుకు పోతున్నారు. అంతర్జాతీయంగా భారత నాయకత్వ స్థాయిని పెంచేం దుకు ఇదే సరైన సమయంగా విజన్ డాక్యుమెంట్ ఉద్దేశ్యం అన్నారు. ప్రపంచ స్థూల ఆర్థిక స్థితి ఎదుగుదలే సోపానంగా,ఈ దశాబ్దం భారత దశాబ్దం గా అంతర్జాతీయ అంచనాలు వున్న ఈ నేపథ్యంలో ఈ శతాబ్దాన్నే భారత శతాబ్దంగా మలుచు కునేందుకు విజ్ఞాన వినియోగ సామర్థ్యం పెంచుకొని భారత దేశాన్ని అన్ని రంగాల్లో విశ్వగురువుగా ఆవిష్కరించే లక్ష్యంతో పంచ వ్యూహాలతో విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించారు చంద్రబాబు. కొందరు నేలబారు నాయకులు విజన్ 2047 ను విమర్శిస్తున్నారు. వారికి విజన్ అంటే తెలియదు. వారికి విజన్ అవసరం లేదు.ఏ పూటకు ఆ పూట అప్పు తెచ్చి రోజుగడపడమే తెలుసు .

రాష్ట్రాభివృద్ధి నిరంతరం సంపూర్ణంగా కొనసాగే విధంగా విజన్ 2020 డాక్యుమెంటుకు అనుగుణంగా అంతా సవ్యంగాపరిపాలన జరిగి 2004 లో తిరిగి తెలుగుదేశం అధికారం చేపట్టి వుంటే విజన్ 2020 డాక్యుమెంటు అమలు జరిగి వుండేది. అద్భుత రీతిలో రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి చేరువ అయ్యేది. కానీ 2004 ఎన్నికల్లో అధికారం 420 ల వశం అయింది. విజన్ 2020 ద్వారా రాష్ట్రాభివృద్ధికి వేసిన పునాదులన్నీ కూలిపోయాయి. పెరిగిన ఆదాయం ప్రజలకు చెందకుండా 420లు దోచుకుతిన్నారు. అన్ని రంగాలు కుప్పకూలిపొయ్యాయి, అన్ని వ్యవస్థలను ముంచేశారు. అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. మంత్రులు, పారిశ్రామికవేత్తలు, ఐఏయస్‌లు జైళ్ళుపాలుఅయ్యారు. తండ్రి తంత్రం, కొడుకు కుతంత్రం, నీకిది, నాకిది ఫార్ములా ప్రయోగించి దోచిపెట్టారు, దోచుకున్నారు. ఇద్దరూ కలిసి జనాన్ని దోచారు. రాష్ట్ర ప్రయోజనాలు కాలరాసి లక్ష కోట్లు పైబడిన ప్రజాధనం లూటీ చేశారు నాటి విధ్వంస పరిపాలన, దోపిడీ నిర్వాకాలు, ఇప్పుడు కళ్ళకు కడుతున్నాయి.నాడు రాష్ట్ర సంపదను దోచుకున్న రాబందునే నేడు రాజ్యమేలుతున్నారు.

అట్లాగే అంతా సవ్యంగా జరిగి 2019లో తిరిగి తెలుగుదేశం అధికారం చేపట్టి వుంటే విజన్ 2029 ప్రణాళిక అమలు జరిగి వుండేది. అద్భుత రీతిలో రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి చేరువ అవుతుండేది.కానీ దురదృష్టం 2019 ఎన్నికల్లో మళ్ళీ అధికారం 420ల వశం అయింది. చంద్రబాబు 2029 డాక్యుమెంట్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి వేసిన ప్రణాళికలు, పునాదులను మళ్ళీ 420లే కూల్చివేశారు. పెరిగిన ఆదాయం ప్రజలకు చెందకుండా 420లు దోచుకుతింటున్నారు. అన్ని రంగాలు కుప్పకూలిపొయ్యాయి, అన్ని వ్యవస్థలను ముంచేశారు. అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది నీకిది, నాకది ఫార్ములా ప్రయోగించి దోచిపెడుతున్నారు, దోచుకుంటున్నారు. ఇద్దరూ కలిసి జనాన్ని దోస్తున్నారు. 420లు. భూ మాఫియా, గనుల మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా రాష్ట్రాన్ని,మట్టి మాఫియా,కొత్తగా డ్రగ్స్ మాఫియా కొండ చిలువల్లా చుట్టేశారు. జగన్ అధికారంలోకి వచ్చింది మొదలు తన విద్యుక్త ధర్మాన్ని విడనాడి దోపిడీకి ప్రణాళికలు వేశారు తప్ప అభివృద్ధికి ప్రణాళికలు వేయలేదు. దీంతో అన్ని రంగాలు తిరోగమనం బాటపట్టాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2018- 19 నాటికన్నా దిగువకు పడిపోయింది. వ్యవసాయం, నీటి పారుదల రంగం, రోడ్లు, విద్యుత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు అన్ని రంగాలు నేలమట్టం అయినాయి. ఆ విధంగా అభివృద్ధిపథాన దూసుకుపోతున్న రాష్ట్రాన్ని స్వార్థ ప్రయోజనాలకోసం అగాధంలోకి నెట్టారు. కావునా చంద్రబాబు దేశ-రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా విజన్ 2047 డాక్యుమెంట్‌తో ముందుకు పోగా జగన్ 420 పరిపాలన సాగిస్తున్నారు. ఈ విధంగా ప్రపంచ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడిపై ఇన్ని ఛార్జ్‌షీట్లు, ఇన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన దాఖలాలు లేవు. ప్రతి ఛార్జిషీట్‌లోను 420 అంటే మోసం చేశాడనే కేసులు నమోదు అయ్యాయి. ఆర్థిక ఉగ్రవాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించలేరు. రాష్ట్రాభివృద్ధి జరగాలి అంటే ప్రజల ఆలోచనా దొరణిలో మార్పు రావాలి. అవినీతి పరులకు, అసమర్థులకు,స్వార్థ పరులకు అధికారం అప్పగించి తమ భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకొన్నారు. ప్రజాసమస్యలు విస్మరించి స్వప్రయోజ

నాలకు ప్రాధాన్యత ఇస్తున్న పాలకులను ప్రజలు ప్రశ్నించాలి.ఇన్ని ఛార్జి షీట్లు, ఇన్ని సెక్షన్లు కింద కేసులు నమోదు అయిన వ్యక్తికి ప్రజల్ని పరిపాలించడానికి అర్హత ఉన్నదా ప్రజల ప్రశ్నించాలి .

## సీఎం జగన్ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం..

- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు



నెల్లూరు (చైతన్యరథం): సీఎం జగన్ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు విమర్శించారు. లింగరాజు అగ్రహారంలో సర్పంచ్ ఉప ఎన్నికల సందర్భంగా జలదంకి లోని స్థానిక టిడిపి కార్యాలయంలో బొల్లినేని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి రాగానే వ్యవస్థకు పూర్వ వైభవం తెస్తామని అన్నారు. లింగరాజు అగ్రహారం పంచాయతీ కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క తెలుగుదేశం హయాంలోనే అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ఈ ఎన్నికలలో ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు కూడా అభ్యర్థులు విముఖత చూపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 15 వార్డులకు గాను ఎనిమిది వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది అన్నారు. రెండు వార్డులలో ఒక సర్పంచి పోటీలో ఉండగా వాటిని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ పాలనలో పంచాయతీలకు నిధులు లేవని సర్పంచులకు అధికారాలు లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. దీంతో పంచాయతీ అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. పంచాయతీల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి రాగానే సర్పంచులకు గౌరవ వేతనం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దసరాలోగా నూతన పాలసీ తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ హయాంలో పంచాయతీలకి వందల సంఖ్యలో పురస్కారాలు వచ్చాయని తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎందుకు రావడం లేదని బొల్లినేని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో నరేగా పనుల ఎంపికలో సర్పంచులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరికలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, అరాచక తప్ప అభివృద్ధి కనిపించడం లేదని కాబట్టే అనేక మంది టీడీపీలో చేరుతున్నారని టీడీపీ నేత, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి ఖాయమని నమ్మి శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరు మాజీ ఎమ్.పి.టి.సి బోనబోయిన శేషుయాదవ్ తన మిత్ర బృందం కోటంరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కష్టకాలంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా. పార్టీలకు అతీతంగా బుజబుజ నెల్లూరు వాసులు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోరాటపటిమ వలనే బుజబుజ నెల్లూరుకు సర్వీస్ రోడ్డు వచ్చిందని మాజీ ఎమ్.పి.టీ.సీ బోనబోయిన శేషు యాదవ్ అన్నారు. కష్టపడే వ్యక్తులకు ఎప్పుడూ శ్రీధర్ అన్న దగ్గర ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, పిగిలం నరేష్ యాదవ్, నగళ్ళ రామకృష్ణ యాదవ్, దూడల వెంకయ్య, దూడల ప్రసాద్ రావు, హరి నాయుడు, అశోక్, రాజా, దొడ్డక రమేష్, ఇర్షాద్, షబ్బీర్, రాజగోపాల్, జమునమ్మ, పులి వెంకయ్య, ఆదిశేషమ్మ, తాగల సాయి యాదవ్, పులి అవినాష్, జస్వంత్, కళ్యాణ్, హరి, రమేష్, ఇస్మాయిల్, ఇంతియాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## యువగళంలో మాటిచ్చారు.. నేడు నెరవేర్చారు



శ్రీశైలం(చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 17 మే 2023న బండి ఆత్మకూరు మండలం పార్థపల్లె గ్రామం మీదుగా పాదయాత్ర చేస్తూ.. స్వశక్తితో జీవనం సాగిస్తున్న షేక్ హుస్సేన్ బీ అనే ఒంటరి వృద్ధురాలిని చూసి చలించిపోయారు. ఆమె కష్టాన్ని స్వయంగా చూసి ఆమెకు ఏదైనా సహాయం చెయ్యాలని తపించారు. సైకిల్ పంచర్ షాపు నిర్వహిస్తూ.. జీవనమే భారమైన వృద్ధురాలి జీవిత ఆశయం పవిత్ర మక్కాకు వెళ్ళాలన్న కోరిక ను తెలుసుకొని మాటిచ్చి, అనుకున్నదే తడువుగా నేడు శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ సమక్షంలో రూ.1,50,000/- లక్షల ఆర్థిక సహాయంను అందజేశారు. తన కల నెరవేర్చిన నారా లోకేష్‌కి వృద్ధురాలు హుస్సేన్ బీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వదించారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

**- సెల్ఫీ చాలెంజ్ చేసిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి**



మంత్రాలయం (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి చేయడం లో వైసీపీ ప్రభుత్వం విఫలం అయింది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు కౌతాళం మండలం ఏరిగేరి టు కామవరం రోడ్డు అధ్వాన పరిస్థితి లో ఉంది అని పాలకుర్తి తిక్కారెడ్డి సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

## అభివృద్ధిపై ప్రశ్నస్తే దాడులకు పాల్పడుతారా?

**- పెదకాకాని మండల పరిషత్ కార్యాలయం ఎదుట టీడీపీ నేతల ఆందోళన**



పొన్నూరు (చైతన్యరథం): గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను తాము కోరుతుంటే అధికార పార్టీ నేతలు మాపై దాడులకు పాల్పడుతోందని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం పెదకాకాని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో టీడీపీ సర్పంచ్‌లపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. అధికార బలంతో విర్రవీగుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేసి వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



'మన గూడూరు - మన సునీల్' కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గం, చిట్టమూరు మండలం - నాయుడు పేట నుండి కోటకు వెళ్లే దారిలో మెట్టు గ్రామం వద్ద అధ్వాసం గా ఉన్న రోడ్డు ను చూపిస్తున్నా వైసీపీ ప్రభుత్వానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సెల్ఫీ చాలెంజ్ చేశారు.

# చెప్పిన అబద్ధాలే ఎన్ని సార్లు చెబుతావ్ ప్రకాష్ రెడ్డి

- ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు రమ్మంటే రావు
- పైగా నిత్యం పరిటాల జపం చేస్తూ ఆరోపణలు చేస్తుంటావ్
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



రాప్తాడు (చైతన్యరథం) : పాడిందే పాడరా.. పాసిపళ్ల దాసన్న అన్న చందంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పిన అబద్ధాలనే పదే పదే చెప్పి ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్య సాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఆమె భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకుల తో కలసి ఇంటింటికీ వెళ్తూ.. మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కర పత్రాలను అందజేశారు. అలాగే పథకాల గురించి వివరిస్తూ... వాటి వలన కలిగే లబ్ధిని తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇంట్లో అర్హత ఉన్న అందరికీ పథకాలు అందుతాయని ఈ సందర్భం గా సునీత అన్నారు. సంక్షేమ విప్లవం అంటే ఏంటో టీడీపీ పాలనలో చూడబోతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, రైతులే తమకు తొలి ప్రధాన్యత అని వివరించారు.

మరోవైపు పేరూరు డ్యాంకు తానే నీరు తెచ్చానని ప్రకాష్‌రెడ్డి గొప్పలు చెప్పుకోవడమే పనిగా పెట్టుకున్నార న్నారు. అసలు నువ్వు తీయించిన కాల్వ పరిస్థితి ఏంటో ఒ?క్కసారి అక్కడికి వెళ్లి చూడాలన్నారు. ఏదో తూతూ మంత్రంగా పనులు చేసి అరకొరగా నీరు పారించి.. డ్యాంను నేనే నింపానంటున్నావని విమర్శించారు. వర్షపు నీటితో పేరూరు డ్యాంకు నీరు వస్తే.. అందులో నీ గొప్ప ఏముందన్నారు. పేరూరు జలాశయానికి శాశ్వత ప్రాతిపదికన నీరు అందించాలని మేము ప్రయత్నిస్తే.. దానిని అటకెక్కించావని ఆరోపించారు. నువ్వు అరంభ శూరత్వం తరహాలో మొదలు పెట్టిన ప్రాజెక్టుల పనులు ఎక్కడి వరకు వచ్చాయో చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు. పైగా రాప్తాడును అభివృద్ధి చేశానని చెప్పుకునే నువ్వు.. చర్చకు రమ్మంటే వచ్చే ధైర్యం లేదన్నారు. ఇలాంటి అబద్ధాలు చెప్పి నాలుగున్నరేళ్లు గడిపావని.. నీ మాటలు ఇక ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరని సునీత అన్నారు.

## మహిళలకు బొట్టు పెట్టి లోకేష్ పాదయాత్రకి ఆహ్వానించిన సాయి కల్యాణి



**- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి యువనేత, నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర రోజురోజుకు జనం నీరాజనా లతో లక్ష్యం వైపు దూసుకుపోతుందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి అన్నారు. అగస్టు 20 నుంచి 23 తేదీల వరకు కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గంలో జరగనున్న యువగళం పాదయాత్ర నేపథ్యంలో సాయికల్యాణి హనుమాన్ జంక్షన్లో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి యువగళం పాదయాత్ర, బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా "జై లోకేష్ జై యువగళం" అంటూ మహిళలు ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర నేటితో 2500 కిలోమీటర్లు పూర్తిచేరుకున్న సందర్భంగా లోకేష్ అభినందనలు తెలియజేశారు. గత టీడీపీ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా లోకేష్ ఉన్నప్పుడు వినూత్నమైన పాలసీలతో గన్నవరంలో ప్రతిష్టాత్మకమైన హెచ్.సి.ఎల్ కంపెనీతో పాటుగా మేధ టవర్స్‌లోకి అమెరికా, జర్మనీ దేశాల నుంచి అంతర్జాతీయ ఐటీ కంపెనీల పెట్టుబడులు తీసుకురావడంతో కొన్ని వేల మంది యువతియువకులకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

అలాగే, టీడీపీ హయాంలో మల్లవల్లిలో అశోక్ లేయ లాండ్ వంటి భారీ కంపెనీ పెట్టుబడులు పెడితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూసివేయించడంతో నిరుద్యోగులను మోసం చేశారని సాయి కల్యాణి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019లో మళ్ళీ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే గన్నవరం నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల ఐటీ పెట్టుబడులతో లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేవని సాయి కల్యాణి తెలిపారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్య మన్న ఆమె వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి వడ్డీల్లి లక్ష్మీ, టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న బడేటి

ఏలూరు (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ చేపట్టిన మహాశక్తి కార్యక్రమం లో భాగంగా మినీ మేనిఫెస్టో నందు మహిళల కొరకు ప్రకటించిన పథకాలను స్థానిక 23వ డివిజన్ నందు ఇంటింటికి తిరిగి మహిళలకు ఏలూరు టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) వివరించారు. ఈ కార్యక్రమంలో 23 వ డివిజన్ ఇంచార్జి కమిడి రమేష్ అధ్యక్షత వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి వాసు, మహాశక్తి టీం లీడర్లు పిల్లరిశెట్టి సంధ్య, లక్కోజు లలిత, కాళ్ళ శ్రీదేవి, వేముల రంగమ్మ, మరియు టీడీపీ టౌన్ మహిళా నాయకులు , కార్యకర్తలు ,పాల్గొన్నారు.



## దాచవరం గ్రామ సర్పంచ్ ఉత్కంఠ పోరులో టీడీపీ విజయాన్ని కాంక్షిస్తున్న గ్రామ ప్రజలు



**- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

వీరులపాడు (చైతన్యరథం) : దాచవరం గ్రామం గ్రామ సర్పంచ్ ఉప ఎన్నికల ప్రచారంలో తెదేపా శ్రేణులు మరియు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి తోట రవిని గెలిపించమని మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. 24 గంటల అనంతరం మంచం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయడానికి గ్రామస్తులు సంసిద్ధంగా ఉన్నారన్నారు. నందిగామలో జరుగుతున్న పరిణామాలను ప్రతి ఒక్క వ్యక్తి క్షుణ్ణంగా గమనిస్తూనే ఉన్నారు.

దర్పీ, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ సిద్ధాంతాలు కూల్చడం, పడగొట్టడం వినాశనాలు సృష్టించడం వారి మూలాలని ఆమె తెలియజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల విగ్రహాలను మరుగుదొడ్ల వెంట చూడవలసి రావడం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఓటరు మహాశయులు ఈ విషయం గమనించాలన్నారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై వివేకంతో ఈనెల 19న జరగనున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకుని. మీ అమూల్యమైన ఓటును మంచం గుర్తుపై వేసి రవిని గెలిపించవలసినదిగా కోరుతున్నానని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు.

## ఈ నెల 24న జరుగబోయే ప్రతినిధులసభను జయప్రదం చేయాలని పిలుపు

**- తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసంహయాదవ్**



తిరుపతి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదిన జరుగనున్న సమావేశానికి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు రానున్న సందర్భంగా 5 పార్లమెంట్ నియోజకవర్గ ప్రతినిధులు (ఒంగోలు-నెల్లూరు-తిరుపతి-రాజంపేట-చిత్తూరు) పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలు, సుమారు 3,500 నుండి 4000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు కనుక సంబంధించిన ఏర్పాట్లు, ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు నరసింహయాదవ్ పిలుపునిచ్చారు.

## పేదలను సంపన్నులు చేయడమే.. చంద్రబాబు ధ్యేయం

- టీడీపీ మడకశిర ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో అమరాపురం మండలం తమ్మడేపల్లి గ్రామంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 'భవిష్యత్తుకి గ్యారెంటీ' పథకాలను వివరించారు . జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక విధానాలు, మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్న వాలంటీర్ వ్యవస్థ నుంచి మహిళలను కాపాడాలని, వాలంటీర్లు మహిళల మీద చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని తెలియజేశారు. టీడీపీ పథకాలను అవగాహన కల్పించారు. స్థానిక పార్టీ నాయకులు, భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను, వారి ఆలోచనల్లో మార్పు తీసుకురావాలని మహిళలకు సూచించారు. ప్రజలను చైతన్యవంతులను చేసి తిరిగి టీడీపీని అధికారంలోకి తీసుకోరావడానికి నిబద్ధతగా, పార్టీ కార్యకర్తలు పనిచెయ్యాలని వారు కోరారు. టీడీపీకి మహిళల మద్దతు కూడగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా టీడీపీ సొంతం

- ఇచ్ఛాపురంలో తెలుగు మహిళల ఇంటింటి ప్రచారం



ఇచ్ఛాపురం (చైతన్యరథం): మహానాడు వేదికగా విడుదల చేసిన మినిమ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహాశక్తి పథకం మహిళలకు ఎంతో తోడ్పాటును అందిస్తోందని నియోజకవర్గ తెలుగుమహిళలు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం 11వ వార్డులో తెలుగు మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు మహిళాభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా టీడీపీకి మాత్రమే ఉందని టీడీపీ అధికారంలోకి వస్తే యువగళం నిధి నుంచి నిరుద్యోగులకు రూ.3000 భృతి, అన్నదాత సుఖీభావ ద్వారా ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ఇంటింటికి త్రాగునీరు, బీసీలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం, పూర్ టు రిచ్ లో భాగంగా పేదలను సంపన్నులను చేసే పీ4 అమలు వంటివి ప్రజలకు ఎంతో మేలు చేయడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. సంపద సృష్టి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, మహిళలు పాల్గొన్నారు.



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 21న కృష్ణాజిల్లాలోని గన్నవరం నియోజవర్గానికి చేరుకుంటున్న సందర్భంగా గన్నవరం మండలంలో లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొని మద్దతు తెలిపేందుకు, ప్రతి ఒక్కరిని కలుపుకొని ఈ పాదయాత్రలో పాల్గొనాలని, పాదయాత్ర జయప్రదం జరిగేలా ఏర్పాట్లు చేయాలని కృష్ణాజిల్లా టీడీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు శ్రేణులకు సూచించారు.

# లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

- శ్రేణులకు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం పిలుపు



మచిలీపట్నం (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం నేటి నుంచి ఉమ్మడి కృష్ణా జిల్లాలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమంలో వేలాదిగా టీడీపీ శ్రేణులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం కోరారు. జనవరి 27వ తేదిన మొదలైన లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కొనసాగుతుందని, 187 రోజులుగా సాగుతున్న యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తోందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమౌతు ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16 నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోంచి పార్టీ శ్రేణులందరూ లోకేష్ పాదయాత్రలో పాల్గొనడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని, ఎన్నికల సమయం దగ్గరకొస్తుంది 6 నెలల్లో ఈ రాక్షస ప్రభుత్వాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రజలందరూ సమయాత్తమవుతున్నారని అన్నారు. నేటి మధ్యాహ్నం 2 గంటలకు బ్యారేజ్ వద్ద మొదలయ్యే జన ప్రభంజనం విజయవాడ పట్టణం, పెనమలూరు, గన్నవరం, నూజివీడు 4 రోజులపాటు ఉమ్మడి జిల్లాలో కొనసాగుతుందని రఘురాం వెల్లడించారు.

## గోస్పాడు మండల ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలి



- జిల్లా కలెక్టర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి

నంద్యాల (చైతన్యరథం) : పుసులూరు, గోస్పాడు మండలం తెళ్ళపూరి గ్రామాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ను కలిసి కోరారు. ప్రధానంగా కుందు పరివాహక ప్రాంతాలలో కుందూ నుండి ఆయా గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని అయితే పరిశ్రమల కాలుష్యం వల్ల నీరు కలుషితం అయ్యిందని ఇదే నీటిని డైరెక్ట్ పంపింగ్ చేస్తూ ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారని కలెక్టర్‌కు భూమా వివరించారు. ఫలితంగా ప్రజలు అనేక రోగాలు బారిన పడుతున్నారని భూమా కలెక్టర్ కు తెలిపారు. నీటిని శుద్ధి చేసి లేదా ప్రత్యామ్నాయ పద్దతిలో కుందూ పరివాహక ప్రాంతం ప్రజలకు తాగు నీటిని సరఫరా చేయాలని భూమా కలెక్టర్‌ను కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఏ ఒక్కరి సొత్తు కాదు - మాలేపాటి



కావలి (చైతన్యరథం): బోగోలు మండలం, బేతనియపాట గ్రామ వాస్తవ్యులు దావులూరు మనోరమ రిటైర్డ్ టీచర్ కుమార్తె అయినటువంటి దావులూరి రచన కొంతమంది వేధింపుల కారణంగా నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య ప్రయత్నం చేయగా కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెను ఈరోజు హుటాహుటీన ఎమ్మెల్యే డిశ్చార్జ్ చేయమన్నారని సిబ్బంది తెలిపిన నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అసుపత్రికి చేరుకొని ఆమెను పరామర్శించారు. పేద ప్రజల పక్షాన తాను ఉన్నానంటూ వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ప్రజా వైద్యశాల అనేది తనదో లేక ఎమ్మెల్యేదో కాదని ఇది ప్రజలందరి హక్కుని హితవు పలికారు. మరొకసారి ఇటువంటి చర్యలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు.

## పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పున:ప్రారంభించాలి



- పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్
- ఎంఆర్‌ఓ ఆఫీస్ వద్ద ధర్నా, తహసీల్దార్ ద్వారా కలెక్టర్‌కు తెలపాలని వినతిపత్రం
- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం (చైతన్యరథం) : పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పున:ప్రారంభించి పిఠాపురం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితులు వల్ల బీటలు వారిన వరి పంట పొలాలకు సాగునీరు అందించాలని ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా చేసి తహసిల్దార్ వారి ద్వారా కలెక్టర్‌కి తెలపాలని చెప్పి మాజీ ఎమ్మెల్యే వర్మ, నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసారు. పిఠాపురం ఏలేరు ఆయుకట్టు కింద సుమారు 30 వేల ఎకరాలు రైతులు సాగుబడిలో ఉంది. ఈ సంవత్సరం నీరు అందక 30 వేల ఎకరాలు పంట ప్రశ్నార్థకంగా మారింది. రైతు కన్నీరు పెడతా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 24 టీఎంసీ నీటిని నిల్వ ఉంచి, ఏలేరు ప్రాజెక్టుని నిండుకుండలా పెట్టి పిఠాపురం రైతాంగం అంతా అందించడం జరిగినది. దమ్ముచేసి, నాట్లు వేసి, వెదజల్లిన పొలాలు వేసేందుకు సిద్ధంగా ఉన్న పొలాలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. తక్షణమే ఏలేరు ప్రాజెక్టు నుంచి 1000 క్యూసెక్కులు నీరు విడుదల చేసి 15 రోజులు పాటు ప్రతీ రోజు పిఠాపురం నియోజకవర్గానికి ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అల్లుమల్లు విజయ్ కుమార్, కొండేపూడి సూర్యప్రకాష్, సఖుమళ్ళ గంగాధర్ రావు, అనిశెట్టి సత్యానందరెడ్డి, బర్ల అప్పారావు, పిల్లా సురేష్, శీరం మాణిక్యం, ఎలుబండి రాజారావు, జవ్వాది జోగేశ్వర రావు, సఖుమళ్ళ నాగబాబు, మలిరెడ్డి వెంకటరమణ, నల్లా శ్రీను, అద్దూరి శ్రీనువాస్, రొంగల శ్రీను, అడ్డగార్ల శివ, నెక్కల సత్యనారాయణ, నడిగట్ల సత్యనారాయణ, కోల చిన్న, అంబటి మూర్తి రెడ్డి, పాలపర్తి సుర్యరామయ్య, బెజవాడ సురేష్, గట్టి శ్రీను, రామిరెడ్డి రాజా, అప్పన్న, అల్లం రాజు, ఇనకొండ రంగారావు, దొమ్మేటి మనోహర్, మట్ట గణేష్, రైతులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశక్తి కార్యక్రమంపై ఇంటింటా అవగాహన

- చీరాలలో తెలుగు మహిళల ప్రచారం



చీరాల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య ఆదేశాల మేరకు మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మహాశక్తి సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరిగి పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వాడ్రేవు గ్రామ పంచాయితీ నందు బిల్డింగ్స్ సెంటర్ నుండి ఇంటింటికి తిరిగి పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గరికన చిన్న, సూరాడ నవీన్, గరికర కళ్యాణ్, చౌడుపల్లి రాజు, వాసుపల్లి సంతోష్, గనగల మన్నెమ్మ, సిరిపిల్లి కొరలేయమ్మ, ఎర్రపిల్లి సూర్యావతి, తారా దేవి, గరికల సత్యవతి, గరికల మంగా, కొమ్మనబోయిన రజిని, బుర్రా కవిత, యర్ర శివ నాగమల్లేశ్వరి, నందం లావణ్య, బుద్ది దుర్గా మల్లేశ్వరి, దేవన విజయలక్ష్మి, ఆకురాతి సుజాత, పడవల లలిత, తిరువీధుల నారాయణమ్మ, షేక్ పర్వానా, పొట్టేటి రాజేశ్వరి, శిరందాసు కాళిదాస్, షేక్ లాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న కందుల వసంతలక్ష్మీ

- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు..



మార్కాపురం (చైతన్యరథం): గోగులదిన్నె గ్రామంలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వారి ధర్మపత్ని కందుల వసంతలక్ష్మి , మార్కాపురం పట్టణం లో 2వ వార్డులో పట్టణ టీడీపీ అధ్వర్యంలో "మహాశక్తి" భవిష్యత్ కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు,అడబిడ్డ నిది క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి చాబోలు పెద్దక్క జిల్లా అంగన్వాడి ప్రధాన కార్యదర్శి షేక్ మెహరున్నిసా,2వ వార్డ్ కౌన్సిలర్ పిన్నిక అదిలక్ష్మి, శేషమ్మ నారాయణమ్మ, సుజాత, గురవమ్మ,పిన్నిక నాగమ్మ, మని సంధ్య, కుమారి, బాజుల మహాలక్ష్మి, ఏమ్మని లక్ష్మి, ఓలిశెట్టి విజయకుమారి, పిన్నిక రాజ్యం, షేక్ నాసరబీ ,తెలుగు మహిళలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముందుకు సాగిపోతున్న మహాశక్తి కార్యక్రమం



రాజమండ్రి (చైతన్యరథం): రూరల్ మండలం హుకుంపేట పంచాయితీ వరలక్ష్మి కాలనీలో మహాశక్తి కార్యక్రమం ఉత్సాహంగా ముందుకు సాగింది.రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాల మేరకు నేడు హుకుంపేట టీడీపీ నాయకులు బొప్పన నానాజీ,గ్రామ కమిటీ అధ్యక్షులు దుద్దుపూడి రమేష్ అధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నేను (మత్సెటి ప్రసాద్) మజ్జి పద్మావతి,జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్, బొప్పన నాగేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పిల్లా తనూజ, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముత్తాబత్తుల విజయకు మారి, కడియం మండల మహిళ అధ్యక్షురాలు బొందాడ హేమలత, కాసినడ నాగబాబు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 410 వందల రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో 410 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతున్నది. టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం గార్ల ఆశీస్సులతో,నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 410వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు,కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, అన్న క్యాంటీన్లో 811 మంది కడుపునిండా భోజనం చేశారు.

జగ్గయ్యపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీరాం పుల్లయ్య పేరున వారి కుమారుడైన శ్రీరాం మైనర్ బాబు వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్న దాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, కేళి నాగేశ్వరరావు అధ్వర్యంలో ప్రారంభించారు. బొద్దు వెంకటేశ్వర్లు ,కే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో లోకేష్ బహిరంగ సభను జయప్రదం చేద్దాం

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి విజయానికి కృషి చేయాలి
- జనసమీకరణపై గుడివాడ టీడీపీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో అధికార వైసీపీ అరాచకాలపై ప్రజల తరఫున పోరాడుతూ వారికి భరోసా కల్పిస్తూ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ నెల 22న గన్నవరంలో జరగనున్న లోకేష్ భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ప్రత్తిపాటి కోరారు. గన్నవరంలో జరగనున్న లోకేష్ బహిరంగ సభకు జనసమీకరణపై గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జ్ రవి వెంకటేశ్వరరావుతో, వెనిగళ్ల రాముతో వారి గృహము వద్ద మాట్లాడి గుడివాడ పట్టణం, మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఈ నెల 22న గన్నవరంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ ప్రజాగళంగా మార్చారని అన్నారు. గన్నవరంలో జరగనున్న భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు తరలిరావాలని సూచించారు. యువగళం పాదయాత్ర గన్నవరం నియోజకవర్గం లో నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగేలా విజయవంతం చేయాలని అన్నారు. గన్నవరంలో బహిరంగ సభ మరో ముందడుగు కావాలని ప్రత్తిపాటి సూచించారు. గుడివాడ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున మహిళలు, రైతులు, యువత తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలపాలని.. జిల్లాలో లోకేష్ యాత్ర ముగిసే వరకు నాయకులు, కార్యకర్తలు ఆయన వెంటే ఉండాలని సూచించారు. గుడివాడ పట్టణంతో పాటు మండలాల నుంచి జనసమీకరణ భారీగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

## ఆనాలోచిత పనులు... నగరంలో మడుగులు

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపాటు



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : ప్రణాళికా లోపం... అనాలోచిత నిర్ణయాలతో చేపట్టిన పనుల కారణంగా సుందర రాజమండ్రి నగరం మడుగులా తయారు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికే చెరువుల తలపించేలా నగరంలోని పలు ప్రాంతాలను నీట మునిగాయన్నారు. ఎంతటి పెద్ద వర్షం కురిసినా ఏనాడు మునగని దేవీచౌక్ నుంచి గోకవరం బస్టాండ్ వెళ్లే మార్గంలో మోకాళ్ల లోతు నీరు చేరుకుందంటే పాలకుల ముందుచూపు ఆలోచనలు ఏ మేరకు ఉన్నాయో స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు. నగరం నుంచి ఆర్టీసీ బస్టాండ్ తరువాత చుట్టు పక్కల ప్రాంతాలకు అధిక శాతం ప్రజలు హై టెక్ బస్టాండ్‌కు చేరుకుంటారని, అటువంటి ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే మోకాళ్ల లోతు వరకూ నీరు చేరుతోందన్నారు. ఇక ప్రయాణి కులు ఎలా వారి గమ్యాలకు చేరుకుంటారని ప్రశ్నించారు. ఇక కంబాల చెరువు విషయానికి వస్తే ఒకనాడు దుర్భర స్థితిలో ఉన్న కంబాల చెరువును సీనియర్ నాయకులు, ప్రజా సంఘాల సూచనలు సలహాల మేరకు తమ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అటు తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ కంబాల చెరువును నిర్లక్ష్యంగా వదిలేసి మళ్లీ మురికి కూపంగా మార్చేసిందని విమర్శించారు. అనవరమైన చోట్ల డివైడర్లు నిర్మించడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచకపోడంతో నగరం జలమయంగా మారుతోందని పేర్కొన్నారు. ఇక డ్రైనేజీల్లో సిల్టు విషయానికి వస్తే గతంలో కార్పొరేషన్‌కు పాలక మండలి ఉన్నందున మేజర్, మైనర్ డ్రైనేజీల్లోని సిల్టును ప్రతి ఏడాది వేసవికాలంలో సిల్టు తీసి వర్షకాలంలో ఆ నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చేసే వారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అయితే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అధునిక మెషిన్‌తో ఈ వర్షాకాలంలో సిల్టు తీయించే పనికి పూనుకోవడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు.

డ్రైనేజీల్లోని సిల్టు రోడ్లపై వేయడంతో రోడ్లన్నీ బురదగా మారడం, దుర్వాస వేయడంతో ప్రజలు అనారోగ్యం బారినపడే అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఇక శానిటేషన్ విషయానికి వస్తే నగరానికి ఎక్కడో దూరంగా ఉండాల్సిన డంపింగ్ యార్డు శానిటేషన్ సక్రమంగా చేయకపోవడంతో నగరమంతా డంపింగ్ యార్డులాగే కనిపిస్తోందన్న భావన కలుగుతోందన్నారు. నగర సుందరీకరణ చేస్తూ వర్షపు నీరు నిలిచిపోకుండా పనులు చేయాలని కానీ రాజమండ్రిని "జల"మండ్రిగా మార్చోద్దని ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న రాక్షస ప్రభుత్వం

- పనులు చేయమన్న సర్పంచులపై కక్ష సాధింపులా?
- బొడ్డపాడు సర్పంచ్ ఘటనపై ఎండిఓ ఆఫీస్ వద్ద వర్ల కుమార్ రాజా నిరసన

పామర్రు (చైతన్యరథం): ఎన్నుకున్న ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించమని ఎంపీపీ సమావేశంలో కోరిన సర్పంచిని పోలీసులతో బయటకు గెంటేయడానికి సిగ్గుందా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. ఎంపీపీ సర్వసభ్య సమావేశంలో బొడ్డపాడు సర్పంచి శివశంకర్ సచివాలయం పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించినందుకు అతన్ని బయటికి గేటేసారు. ఈ ఘటనను నిరసిస్తూ వర్ల కుమార్ రాజా తోట్లవల్లూరు ఎండిఓ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన సర్పంచులు సమస్యలు పరిష్కరించమంటే మెడపట్టి గెంటేస్తారా అని ప్రశ్నించారు. ఒక సచివాలయం భవనం కట్టడానికి మూడున్నర ఏళ్ళు పట్టిందా? సచివాలయం నిర్మాణం పేరుతో చెక్కులు తీసుకెళ్లడం తప్ప పనులు చేయకపోవడం ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దోపిడీకి నిదర్శనం. ముఖ్యమంత్రి సర్పంచులకు తెలియకుండా వారి ఖాతాలో నుంచి కేంద్రం ఇచ్చిన 12 వేల కోట్లు దోచేశాడు. ఇక్కడ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సచివాలయం పేరుతో రెండుసార్లు చెక్కులు తీసుకుని ఆ డబ్బు మింగేసాడు.

ఇలాంటి పాలకులు గ్రామ స్వరాజ్యం గురించి సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. బడుగు బలహీన వర్గాలపై అలవికాని ప్రేమ చూపించే జగన్ రెడ్డి ఒక బీసీ వర్గానికి చెందిన సర్పంచ్ ఆవేదనను ఎందుకు పట్టించుకోవడం లేదు అని ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ఎస్టీల హక్కుల సాధన కోసం ఎంతకైనా తెగిస్తాం. మా హక్కుల్ని కాల రాస్తామంటే క్షమించబోము. పోరాటాలు చేసైనా మీలాంటి రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం



## పొణ్యంలో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

- సూపర్ సిక్స్ పథకాలు వివరించిన గౌరు చరితారెడ్డి



పాణ్యం (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నాలుగున్న రేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా అరాచకం సృష్టిస్తూ వ్యవస్థలను సర్వనా శనం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గౌరు చరితరెడ్డి మండి పడ్డారు. శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా పాణ్యంలో ఇంటిం టికి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథ కాల్లోని అంశాలను వివరించారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయగలిగే సత్తా టీడీపీకి మాత్రమే ఉందన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఉందన్నారు. 2024లో జరిగే వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## ఫోన్ మాట్లాడుతూ సీఎంకు సెల్యూట్ చేసిన ఏఎస్పీ

- ఏఎస్పీపై బదిలీ వేటు



ఉత్తరాఖండ్ : అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శేఖర్ సుయాల్ ఫోన్‌లో మాట్లాడుతూ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీకి సెల్యూట్ చేశారు. కోట్‌ద్వార్‌లోని విపత్తు ప్రాంతాలను సందర్శించేందుకు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగిన తర్వాత ఏఎస్పీ ఫోన్‌లో మాట్లాడుతూ ఆయనకు సెల్యూట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి విధుల్లో ఉన్న ఏఎస్పీ దురుసుగా ప్రవర్తించడంతో, ఏఎస్పీని నరేంద్ర నగర్‌లోని పోలీసు శిక్షణా కేంద్రానికి బదిలీ చేశారు. ఆగస్టు 11న హరిద్వార్ నుంచి వచ్చిన ముఖ్యమంత్రి కోట్‌ద్వార్‌లోని గ్రాస్తాన్‌గంజ్ హెలిప్యాడ్‌లో దిగారు. హెలిప్యాడ్ వద్దకు ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు పోలీసులు, ప్రజాప్రతినిధులు వచ్చారు. హఠాత్తుగా అక్కడికి చేరుకున్న ఏఎస్పీ ఓ చేత్తో ఫోన్ చెవిలో పెట్టుకుని మరో చేత్తో ముఖ్యమంత్రికి సెల్యూట్ చేశారు. శేఖర్ సుయాల్ బదిలీ తర్వాత, జై బలుని కొత్వార్ కొత్త అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు.

## జర్నలిస్టును కాల్చి చంపిన దుండగులు

- దైనిక్ జాగరణ్‌లో పనిచేసే బిమల్ యాదవ్‌గా గుర్తింపు



పట్నా : బీహార్‌లో దారుణం జరిగింది. అరారియా జిల్లాలోని రాణీగంజ్ మార్కెట్ ప్రాంతంలో దైనిక్ జాగరణ్‌లో పనిచేసే జర్నలిస్ట్ విమల్ యాదవ్‌పై ఆయన నివాసంలో దుండగులు కాల్పులు జరపడంతో యాదవ్ మరణించారని ఎస్పీ అశోక్ కుమార్ సింగ్ తెలిపారు. రాణీగంజ్‌లోని ఆయన నివాసానికి వచ్చిన నలుగురు దుండగులు నేరుగా యాదవ్ ఛాతీపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో యాదవ్ అక్కడికక్కడే మరణించారు. పోస్టుమార్టం కోసం బాధితుడి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించగా స్థానికుల ఆందోళనతో ఆ ప్రాంతం అట్టుడికింది. ఘటనా ప్రాంతానికి ఎస్పీ, స్థానిక ఎంపీ చేరుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశామని చెప్పారు. కాగా, బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమవుతోందని, ఇందుకు జర్నలిస్ట్ హత్యే నిదర్శనమని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్ పాశ్వాన్) నేత చిరాగ్ పాశ్వాన్ ఆరోపించారు.

# ఇండియాలోనే తొలి 3డి ప్రింటెడ్ పోస్టాఫీస్

- బెంగళూరులో ప్రారంభించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



బెంగుళూరు : కర్నాటకలోని బెంగళూరులో నిర్మించిన దేశంలోని తొలి 3డి - ప్రింటెడ్ పోస్టాఫీస్‌ను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆగష్టు 18వ తేదీన అంటే శుక్రవారం నాడు ప్రారంభించారు. హలాసూర్‌లోని కేంబ్రిడ్జ్ లే అవుట్‌లో ఈ పోస్టాఫీసును నిర్మించారు. ఎల్‌అండ్‌టీ కంపెనీ 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ నిర్మాణం చేపట్టింది. అధునాతన టెక్నాలజీతో 1,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న హలాసూర్ పోస్ట్ ఆఫీస్‌ను 45 రోజుల్లో పూర్తి చేశారు. ఇక పోస్ట్ ఆఫీస్ నిర్మాణ రూపకల్పనను ఐఐటీ మద్రాస్ ఆమోదించింది. ఈ నిర్మాణానికి సంబంధించిన వీడియోను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు. అయితే, ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఇది నిదర్శనం అన్నారు. బెంగళూరు దేశానికి ఎల్లప్పుడూ కొత్తదనాన్ని పరిచయం చేస్తుందని, ఇప్పుడు 3డి ప్రింటెడ్ పోస్ట్ ఆఫీస్ భవనం పరంగా కొత్త టెక్నాలజీని అందించిందన్నారు. ఇది నేటి భారతదేశం స్ఫూర్తి అని, ఆ స్ఫూర్తితోనే దేశం పురోగమిస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎల్ అండ్ టీ విడుదల చేసిన ఒక ప్రకటనలో.. ఎల్ అండ్ టీ టెక్నాలజీని బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ కౌన్సిల్ ఆమోదించగా.. పోస్టాఫీస్ ఆర్కిటెక్చర్‌ను ఐఐటీ మద్రాస్ ధృవీకరించింది. 'పోస్టాఫీసు భవనం 3డీ ప్రింటింగ్ పూర్తి ఆటోమేటెడ్ 3డీ ప్రింటర్‌ను ఉపయోగించి, జాబ్ సైట్‌లో 'ఓపెన్ టు స్కై' వాతావరణంలో 'ఇన్ సిటు' వేయబడుతుంది' అని పేర్కొంది.

3డీ కాంక్రీట్ ప్రింటింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడం, నిర్మాణ నాణ్యతను మెరుగుపరచడం ద్వారా నిర్మాణ పద్ధతులను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. దాదాపు రెండేళ్ల క్రితం, త్వస్టా మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్ ద్వారా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ క్యాంపస్‌లో నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి 3డీ-ప్రింటెడ్ హౌస్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, భారతదేశంలో సరసమైన గృహాలను పెంచడానికి సాంకేతికతను ఉపయోగించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద.. భారతీయ సైన్యం అహ్మదాబాద్ కాంట్ వద్ద సైనికుల కోసం ఎల్ అండ్ టీ తన మొదటి రెండు-అంతస్తుల 3డీ-ప్రింటెడ్ నివాస యూనిట్‌ను కూడా ప్రారంభించింది.

# వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ

- పోయిన చోటే వెతుక్కోనున్న రాహుల్..
- కొన్ని తరాలుగా అమేథీ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ కుటుంబ స్థానం
- వరుసగా 3సార్లు పార్లమెంట్ సభ్యునిగా రాహుల్



ఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే అన్ని పార్టీలు బిజీబిజీగా మారిపోయాయి. అయితే, రాహుల్ గాంధీ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనేది కూడా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వర్గాలు మాత్రం తమ తోచినట్లుగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు నియోజకవర్గం నుంచే పోటీకి దిగుతారని కేరళ కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుండగా.. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాత్రం మరోలా ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అమేథీ నుంచి పోటీ చేస్తారని యూపీ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు అజయ్ రాయ్ అంటున్నారు. దీంతో పాటు రాహుల్ గాంధీ ఖచ్చితంగా అమేథీ నుంచి పోటీ చేస్తారని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ ప్రకటించారు. ప్రియాంక గాంధీ మాత్రం ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటే అక్కడి నుంచి పోటీ చేస్తారని.. ప్రియాంక కావాలంటే వారణాసి నుంచి ఎన్నికల్లో పోటీ చేయవచ్చని అన్నారు. అయితే గతంలో రాహుల్ గాంధీపై గెలిచిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై కూడా అజయ్ రాయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్మృతి ఇరానీ ఎన్నికల సమయంలో చెప్పిన ఏ ఒక్కటి నేరవేర్చలేదని, ఆమె చెప్పినవీ చేతల వరకు రాలేదని మండిపడ్డారు. ఈసారి రాహుల్ గాంధీ వాయనాడ్ నుంచి పోటీ చేస్తే అక్కడి పార్టీ క్యాడర్‌లో జోష్ నింపడంతో పాటు సరిహద్దుగా ఉండటంతో కర్నాటకలో కూడా ఆ ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. కొన్ని తరాలుగా అమేథీ కాంగ్రెస్ స్థానమని మీకు చెప్పుకొచ్చారు.

అమేథీ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ కుటుంబ స్థానం. సంజయ్ గాంధీ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ కూడా ఈ స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇది కాకుండా, రాహుల్ గాంధీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా మూడు సార్లు పార్లమెంటు సభ్యునిగా కూడా ఉన్నారు.

# ఔషధ గుణాలు కలిగిన కఫల్‌పండు

- డాక్టర్లు నయం చేయలేని ఎన్నో రోగాలకు దివ్యౌషధం
- ఈ పండ్లు ఎక్కడైనా కనిపిస్తే అస్సలు వదలకండి..

అడవుల్లో దొరికే ఈ ఔషధ పండును కఫల్ (బేబెర్రీ) అని అంటారు. ఇవి ఉత్తరాఖండ్ అడవుల్లో మాత్రమే దొరికే ఔషధ పండు. కఫల్ పండ్లు రుచిగా ఉండటమే కాకుండా ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. అందుకే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వీటిలోని ఔషధ గుణాల గురించి ప్రచారం చేస్తున్నారు. ఈ పండు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నందుకు సీఎం ధామికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు కూడా తెలిపారంటే కఫల్ పండ్ల గురించి మీరు తప్పక తెలుసుకోవాల్సిందే. ఇవి పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. రుచికి పుల్లగా, తీపిగా ఉంటుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం సాంప్రదాయ వైద్యంలో శతాబ్దాలుగా ఈ పండ్లను ఉపయోగిస్తున్నారు. కఫల్ పండ్లు చెట్టు నుంచి కోసిన తర్వాత రెండు రోజులు మాత్రమే ఉంటాయి. ఆ తర్వాత అవి పాడైపోతాయి.

ఈ పండ్లతో తయారు చేసిన జ్యూస్ తాగితే యూరిక్ యాసిడ్ సమస్య దూరం అవుతుంది. కీళ్లలో ఉండే క్రిస్టల్స్ సమస్య కూడా తొలగిపోతుంది. ఈ పండ్లలో విటమిన్ సి, ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, జింక్ వంటి విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే కఫల్ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. శరీర వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు దీనిలో ఉన్నాయి. అంతేకాకుండా కఫల్ కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని సైతం పెంచుతుంది.




**ఈ పండ్లను ఎలా తినాలంటే..**

కఫల్ (బేబెర్రీ) పండ్లను తాజాగా లేదా ఎండబెట్టి తినవచ్చు. జామ్‌లు, జెలేబీలు, చట్నీలు, పచ్చళ్లు, ప్రిజర్వ్‌లను తయారు చేయడానికి కూడా వీటిని ఉపయోగించవచ్చు. చక్కెర, యాలకులు, ఇతర మసాలా దినుసులు నీళ్లలో మరిగించి పానీయం మాదిరి తయారు చేసుకుని సేవించవచ్చు. ఈ పానీయం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఈ పండు మనిషికి ఎంతో ప్రయోజనకారిగా ఉందని వైద్యులు అంటున్నారు.

## వివేక్ నమ్మకమైన వ్యక్తి: మస్క్



అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామిపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసల వర్షం కురిపించారు. వివేక్.. నమ్మకమైన అభ్యర్థి అంటూ కొనియాడారు. ఓ మీడియా సంస్థకు వివేక్ ఇచ్చిన ఇంటర్వ్యూను షేర్ చేస్తూ.. ఈ మాట అన్నారు మస్క్ వివేక్.. భారత సంతతి వ్యక్తి. రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల వివేక్ తనపై విమర్శలు చేసినప్పటికీ.. ఆయనను మస్క్ పొగడటం గమనార్హం.

అయితే ఇటీవల మస్క్ చైనాలో పర్యటించారు. ఈ పర్యటనను వివేక్ తీవ్రంగా వ్యతిరేకించారు. బీజింగ్ అజెండాకు అనుకూలంగా అమెరికా వ్యాపారవేత్త ప్రచారం చేస్తున్నారని.. అమెరికాకు కావాల్సింది.. చైనా జేబుల్లో ఉండే నేతలు కాదని, బైడెన్‌తోనూ ఇదే తరహా సమస్య అని వివేక్ విమర్శలు గుప్పించారు. ఇక వివేక్ రామస్వామి గురించి వస్తే.. ఆయన అమెరికాలో ఓ ప్రముఖ వ్యాపారవేత్త. ఒహాయోలో ఆగస్టు 9, 1985లో జన్మించారు. ఆయన వయస్సు 37 సంవత్సరాలు. ఆయన తల్లిదండ్రులు కేరళ నుంచి అమెరికాకు వలస వెళ్లారు.

## గాల్లో ఉండగా విమానం ఇంజిన్‌లో మంటలు



విమానం గగనతలంలో ఉండగా అత్యవసర పరిస్థితి ఎదురైంది. ఆకస్మికంగా ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో.. విమానాన్ని టేకాఫ్ చేసిన వెంటనే ల్యాండ్ చేయాల్సి వచ్చింది. దాంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం టెక్సాస్‌లోని విలియం పి హాబీ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. అది మెక్సికోలోని కాంకస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. కానీ టేకాఫ్ అయిన వెంటనే ఒక ఇంజిన్ నిప్పులు చిమ్మింది. దాంతో వెనకవైపు మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది 30 నిమిషాల వ్యవధిలో టేకాఫ్ అయిన చోటే విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. 'మాకు ఏదో పేలిన శబ్దం వినిపించింది. ఆ తర్వాత ఇంధనం వాసన వచ్చింది' అని ప్రయాణికుడు ఒకరు వెల్లడించారు. మెకానికల్ సమస్య రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులందరినీ వేరే విమానంలో గమ్యస్థానాలకు పంపించామని తెలిపింది.

# ఉక్రెయిన్‌కు ఎఫ్-16 యుద్ధ విమానాలను పంపేందుకు అమెరికా ఆమోదం



వాషింగ్టన్: యుద్ధంలో దెబ్బతిన్న ఉక్రెయిన్‌కు డెన్మార్క్, నెదర్లాండ్స్ నుండి ఎఫ్ -16 ఫైటర్ జెట్‌లను పంపడానికి అమెరికా ఆమోదం తెలిపింది ఉక్రెయిన్ పైలట్‌లు అమెరికా తయారు చేసిన ఎఫ్-16 ఫైటర్ జెట్‌లను ఎగరడానికి శిక్షణ పూర్తి చేసిన వెంటనే విమానాలను అప్పగిస్తామని అధికారులు తెలిపారు. రష్యా దూకుడుపై పోరాడేందుకు ఉక్రెయిన్ చాలా కాలంగా ఎఫ్-16 ఫైటర్ జెట్‌లను కోరుతోంది. మిత్రదేశాల నుంచి యుద్ధ విమానాలతో సహా బదిలీలకు అమెరికా అనుమతి అవసరం. సభ్యులు డెన్మార్క్, నెదర్లాండ్స్ ఇటీవల అనుమతి కోరాయి. 11 దేశాల నాయకత్వంలో, ఉక్రేనియన్ పైలట్‌లకు డెన్మార్క్‌లో ఎఫ్-16 ఎగరడానికి శిక్షణ ఇవ్వబడుతుంది. డెన్మార్క్ తాత్కాలిక రక్షణ మంత్రి ట్రోల్స్ పౌల్సెన్ మాట్లాడుతూ, ఈ వ్యాయామం యొక్క 'ఫలితాలు' వచ్చే ఏడాది ప్రారంభంలో చూడవచ్చు. ఉక్రెయిన్‌కు ఎఫ్-16 ఫైటర్ జెట్‌ల డెలివరీ, పైలట్‌ల శిక్షణకు అమెరికా పూర్తిగా మద్దతిస్తుందని డచ్, డానిష్ రక్షణ శాఖలకు రాసిన లేఖలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంథోనీ బ్లింకెన్ తెలిపారు. రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ పోరాటానికి, దాని సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా కీలకమని బ్లింకెన్ అన్నారు.

# చిన్నారి జననేంద్రియంలో గాయం..

### పాప అప్పగింతపై భారత్, జర్మనీ మధ్య వివాదం.. తల్లడిల్లుతున్న తల్లి




ఆ చిన్నారి వయస్సు రెండున్నరేళ్లు. ఇప్పుడు ఆమెను జర్మనీలోని బెర్లిన్‌లో "ప్రత్యేక అవసరాలున్న పిల్లలను సంరక్షించే" ఒక కేంద్రంలో ఉంచినట్లు ఆమె తల్లి చెబుతున్నారు. గోప్యత కోసం చిన్నారి అసలు పేరును చెప్పకుండా ప్రస్తుతం ఆమెను 'బేబీ ఎం' అని పిలుస్తున్నారు. ఆ చిన్నారి తల్లిదండ్రులు భారతీయులు. వారి పేర్లు దియా, అమిత్ (చట్టపరమైన కారణాలతో వారి పేర్లు మార్చాం). తల్లిదండ్రులు లైంగికంగా వేధిస్తున్నారనే ఆరోపణలతో పాపకు 7 నెలల వయస్సున్నప్పుడు, అంటే 2021 సెప్టెంబర్‌లో తల్లిదండ్రుల నుంచి పాపను జర్మనీ అధికారులు తీసుకెళ్లిపోయారు. అప్పటినుంచి 'బేబీ ఎం' కేంద్రంగా భారత్, జర్మనీ మధ్య దౌత్యపరమైన వివాదం నడుస్తోంది. ఈ ఏడాది జూన్ నెలలో బెర్లిన్‌లోని ఒక కోర్టు, "బేబీ ఎం"పై తల్లిదండ్రులుగా దియా-అమిత్‌ల హక్కులను రద్దు చేసింది. "బేబీ ఎం" కస్టడీని జర్మనీలోని యూత్ వెల్ఫేర్‌కు ఆఫీసుకు అప్పగించింది. పాపను తిరిగి స్వదేశానికి (భారత్)కు పంపించాలనే తల్లిదండ్రుల డిమాండ్‌ను కూడా కోర్టు తిరస్కరించింది. ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లిన తల్లిదండ్రులు, అదొక బూటకపు విచారణ అని అన్నారు. దియా ప్రస్తుతం దిల్లీలో ఉన్నారు. తన కూతుర్ని భారత్‌కు రప్పించేందుకు మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు ఆమె చేస్తున్నారు. కూతురుకు దూరంగా ఉండటం గురించి ఆమె బీబీసీతో మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. జర్మనీలో అమిత్‌కు ఉద్యోగం రావడంతో 2018లో వారు అక్కడికి వెళ్లారు. 2021 ఫిబ్రవరి 2వ తేదీన 'బేబీ ఎం" అక్కడే పుట్టింది. కోర్టు పత్రాల్లో పేర్కొన్నదాని ప్రకారం, పాపకు ఏడు నెలల వయస్సున్నప్పుడు జననేంద్రియంలో అయిన గాయానికి సంబంధించి అధికారులకు, తల్లిదండ్రులకు మధ్య ఈ వివాదం మొదలైంది. ఒక శిశువులో ఇంత తీవ్రమైన జననేంద్రియ గాయాన్ని తామెప్పుడూ చూడలేదని, దానికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని ఒక డాక్టర్ చెప్పారు. చిన్నారిపై లైంగిక హింస జరిగి ఉంటుందనే అనుమానాన్ని వెలిబుచ్చుతూ "జర్మనీ పిల్లల సంరక్షణ సేవల" అధికారులు చిన్నారిని తల్లిదండ్రుల దగ్గర్నుంచి తీసుకెళ్లిపోయారు. తమపై వచ్చిన ఆరోపణలను తల్లిదండ్రులు ఖండించారు. చిన్నారిపై లైంగిక వేధింపులు జరిగినట్లు సూచించే ఆధారాలేమీ లేవని డాక్టర్లు ధ్రువీకరించినట్లు పాపకు చికిత్స అందించిన ఆసుపత్రి వర్గాలు తర్వాత స్పష్టం చేశాయి. అందుకే అభియోగాలు నమోదు చేయకుండా పోలీసులు కేసును మూసేశారని వెల్లడించాయి. ప్రమాదవశాత్తు పాపకు ఆ గాయమై ఉంటుందని తాము నమ్ముతున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. పాప వైద్య రికార్డులను పరిశీలించిన అమెరికా, భారత్‌లకు చెందిన ఇద్దరు వైద్యులు కూడా తల్లిదండ్రుల వాదనతో ఏకీభవించారు. "ఆ గాయం ఎక్కువగా ప్రమాదవశాత్తు జరిగే అవకాశం ఉంది. తల్లిదండ్రులు ఉద్దేశపూర్వకంగా ఆమెను పదేపదే గాయపరిచి, తర్వాత ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లే అవకాశమే లేదు" అని కోర్టుకు నివేదించిన పత్రాల్లో వైద్యులు పేర్కొన్నారు. ఆమెకు అయిన గాయాలు తరువాత నిర్వహించిన పరీక్షల కారణంగా మరింత తీవ్రంగా మారి ఉండొచ్చని వైద్యులు అభిప్రాయపడ్డారు. అయితే, 'బేబీ ఎం" ఇంట్లో సురక్షితంగా ఉంటుందనే విశ్వాసం తమకు లేదని జర్మనీ పిల్లల సంరక్షణ అధికారులు వాదించారు. కోర్టు కూడా వారి వాదనను అంగీకరించింది. దీంతో ఆ చిన్నారి రెండేళ్లుగా పిల్లల సంరక్షణ కేంద్రంలోనే ఉంది. ఈ కాలంలో పాపతో గడిపేందుకు చాలా తక్కువ సమయాన్ని తమకు కేటాయించారని తల్లిదండ్రులు చెబుతున్నారు.

తల్లిదండ్రులను కలిసినప్పుడు పాప ఎప్పుడూ సానుకూలంగా, సంతోషంగా, ఉత్సాహంగా కనిపిస్తుందని ఆ కుటుంబాన్ని పరిశీలించే సామాజిక కార్యకర్తలు చెప్పారు. వారిద్దరూ ప్రేమ, జాగ్రత్తగల తల్లిదండ్రులని తెలిపారు.

ఒక సంరక్షకుని పర్యవేక్షణలో 'పేరెంట్-చైల్డ్' వసతిలో తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు పాపతో ఉండొచ్చని కోర్టు నియమించిన మానసిక నిపుణులు సిఫార్సు చేశారు. కానీ, పాపను అటూ ఇటూ తీసుకెళ్లేందుకు ఎవరూ లేనందున అన్ని సందర్శనలను రద్దు చేస్తున్నట్లు యూత్ వెల్ఫేర్ ఆఫీసు అధికారులు గత వారం తమతో చెప్పినట్లు దియా తెలిపారు. పాపకు వీడియో కాల్ చేసేందుకు కూడా వారు అనుమతించట్లేదని ఆమె ఆరోపించారు. "పిల్లల సంరక్షణ కేంద్రం (ఫోస్టర్ కేర్) నుంచి ప్రత్యేక అవసరాలున్న పిల్లల సంరక్షణ కేంద్రానికి పాపను తరలించినప్పటి నుంచి ఆమె బాగోగులు ఎవరు చూస్తున్నారో మాకు తెలియదు. పాప చుట్టూ జరుగుతున్న ఈ రహస్య వ్యవహారాలే మాకు చాలా వింతగా అనిపిస్తున్నాయి. సాంస్కృతిక భేదాలు, సమాచార లోపం కారణంగా జర్మనీ అధికారులు నా నుంచి నా బిడ్డను లాక్కున్నారు. నేను జర్మన్ మాట్లాడలేను. నాకోసం కేటాయించిన ట్రాన్స్‌లేటర్‌కు హిందీ వచ్చు కానీ, గుజరాతీ రాదు" అని దియా వివరించారు.

భారత్, జర్మనీలో 'బేబీ ఎం' కేసు అందరి దృష్టిని ఆకర్షించింది. అనేక భారత నగరాలతోపాటు ఫ్రాంక్‌ఫర్ట్, డార్మ్‌స్టాడ్‌లో తల్లిదండ్రులకు మద్దతుగా భారతీయ ప్రవాసులు నిరసనలు చేశారు.

# కెనడా అడవి మంటలు.. 20వేల మంది నివాసితులు ఖాళీ చేయించిన అధికారులు

కెనడాలో, ఉత్తర నగరమైన ఎల్లోనైఫ్ రోడ్డు, వాయుమార్గాల ద్వారా పెద్దఎత్తున అడవి మంటలు సమీపిస్తున్నాయి. బుధవారం రాత్రి అధికారులు నివాసితులు తరలింపు ఉత్తర్వు జారీ చేసిన తర్వాత ఇది వచ్చింది. ఎల్లోనైఫ్ కెనడా యొక్క నార్త్‌వెస్ట్ టెరిటరీల రాజధాని, దాదాపు 20వేల మంది జనాభా ఉంది. నిన్న ఎల్లోనైఫ్‌కు వాయువ్యంగా 15 కిలో మీటర్ల దూరంలో మంటలు చెలరేగినందున, ఎల్లోనైఫ్‌లోని నివాసితులందరూ శుక్రవారం మధ్యాహ్ననికి నగరం విడిచి వెళ్లాలని కోరారు. వర్షాలు కురవకపోతే శనివారం నాటికి పసుపు బయటి జిల్లాలకు చేరుకునే అవకాశం ఉంది. దేశంలోని రెండు ప్రధాన విమానయాన సంస్థలు పెరుగుతున్న విమాన ఛార్జీలు, రీషెడ్యూల్ ఫీజులపై విమర్శలను ఎదుర్కొంటున్నాయి. గురువారం విమానాలు ఎక్కేందుకు చాలా మంది క్యూలైన్లలో నిరీక్షిస్తూ వెనుదిరిగారు. మరోవైపు, ఎల్లోనైఫ్‌లో ఉన్న ఏకైక రహదారిని మూసుకుపోయిన ట్రాఫిక్‌లో వందల మైళ్ల దూరంలో



వాహనదారులు వేచి ఉన్నారు. దేశవ్యాప్తంగా చెలరేగుతున్న అడవి మంటల కారణంగా ఇతర ప్రాంతాలకు వేర్వేరు హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.

మరోవైపు సంక్షోభంపై ప్రధాని జస్టిన్ ట్రూడో మంత్రులు, అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. ఈ బృందంలో సీనియర్ అధికారులు, మంత్రులు ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది దేశవ్యాప్తంగా అడవి మంటలను నివారించడానికి పోరాడుతున్నారు, అయితే బాధిత వర్గాలను రక్షించడానికి సైన్యం మద్దతు, సహాయం అందిస్తోంది. కెనడా ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా చెలరేగుతున్న అడవి మంటల సీజన్‌ను చవిచూస్తోంది, నార్త్‌వెస్ట్ టెరిటరీలలో 236తో సహా దేశవ్యాప్తంగా 1,000 కంటే ఎక్కువ క్రియాశీల మంటలు కాలిపోతున్నాయి. వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్, కరువు, మెరుపులతో పాటు మానవ కార్యకలాపాలు ఈ ప్రాంతం అంతటా అడవి మంటలకు కారణమని శాస్త్రవేత్తలు సూచించారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ రెడ్డి
# పచ్చి అబద్ధాలు

## 2014-19 మధ్య వచ్చిన మెడికల్ కాలేజీలు - 10





1. A.C సుబ్బారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజి, నెల్లూరు 2014లో
2. SVIMS శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ఫర్ వుమెన్, తిరుపతి, 2014లో
3. విశ్వభారతి మెడికల్ కాలేజి, కర్నూలు, 2014లో
4. GITAM ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్, విశాఖపట్నం, 2015లో
5. అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్, చిత్తూరు, 2016లో
6. గాయత్రి విద్యా పరిషత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్ కేర్ & మెడికల్ టెక్నాలజీ, విశాఖపట్నం, 2016లో
7. NIMRA ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్, విజయవాడ, 2016లో
8. AIIMS ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్, మంగళగిరి, 2018లో
9. ఏలూరు మెడికల్ కాలేజి, 2019లో
10. విజయనగరం మెడికల్ కాలేజి, 2019లో



## 2019-2023 మధ్య వచ్చిన మెడికల్ కాలేజీలు 3

1. పిడుగురాళ్ల మెడికల్ కాలేజి
2. పాడేరు మెడికల్ కాలేజి
3. మచిలీపట్నం మెడికల్ కాలేజి